# జోరువాన ..తిరుమలలో చలిగాలులు



తిరుమల, సెప్టెంబర్17ప్రభాతవార్తప్రతినిధి:
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో బుధవారం వేకువజామున నుండి ఉదయం 8గంటల వరకు తిరుమలలో జోరువాన కురిసింది. వేకువజామున 4గంటలనుండి మోస్తరుగా కురిసిన వాన ఆ తరువాత భారీగా పడింది. జోరువానతో వాతావరణం పూర్తిగా మారి పోయింది. చల్లటిగాలులు వీస్తున్నాయి. ఉదయం ఆలయం వెలుపల జీయంగార్లు కూడా గొడుగులక్రింద వెళ్ళారు.


# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త






## పుష్పాలంకృతమైన బోయకొండ గంగమ్మ ఆలయం

బోయకొండ(చౌడేపల్లి), సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం పుష్పాలంకృతమై భక్తులను కనువిందు చేసింది. దేవనహళ్ళికి చెందిన చంద్రశేఖర్, మనోహర్, సతీష్ లు యేటా దసరా మహోత్స వాలకు ముందు ఆలయంలో పుష్పా లంకరణ చేయడం ఆనవాయితీ వ స్తోంది. ఈ క్రమంలో అమ్మవారి గర్భాలయంతో పాటు ప్రాంగణంలోని పలు ప్రాంతాల్లో దాదాపు రూ. 4లక్షలు విలువ చేయు 9రకాల పుష్పాలంకరణ కన్నుల విందుగా చేసారు. దాతలను ఇఓ, ఉపకమీషనర్ జె.ఏకాంబరం సాదరంగా ఆహ్వానం పలికి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించి, పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు. అధికార, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎవరిదీ పాపం

## జల దిగ్బంధంలో ప్రభుత్వ కళాశాల
## విషసర్పాలతో బెంబేలెత్తుతున్న విద్యార్థులు
## -ఆగిన పరీక్షలు



కళాశాలలోకి నీరు వచ్చిన దృశ్యాలు

చౌడేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త
ప్రకృతిని చెరబడితే అది విధ్వంసం సృష్టిస్తుందన డానికి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉదాహ రణగా చెప్పచ్చు...కళాశాలకు చుట్టూ వున్న వంకలు రాజకాలువ వంటివాటిని ఆక్రమించుకొని పూడ్చే శారు... దీనివల్ల కళాశాలలోకి వర్షపునీరు వచ్చి చెరువును తలపించేలా మారింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాదాపు 160మంది విద్యా ర్థులున్నారు. గత రెండు రోజులుగా వర్షాలు కురు స్తున్నాయి. ఉదయాన్నే అధ్యాపకులు, విద్యార్థులు కళాశాలకు చేరుకొన్నారు. అయితే ముందునుంచి కళాశాల ప్రాంగణం, వెనుకభాగంతోపాటు తరగతి గదుల్లోనూ వర్షపు నీరు నిండిపోయింది. అంతే కాకుండా అక్కడక్కడ విషసర్పాలు నీటిలో కనిపిం చాయి. దీంతో అధ్యాపకులు, విద్యార్థులు ఆందో ళనకు గురయ్యారు. కళాశాల చుట్టూ వున్న కుం టలు, కాలువలు, ముఖ్యంగా ఈ ప్రాంతంలో నుంచి చిట్రెడ్డిపల్లిపెద్దచెరువుకు వర్షపునీటిని తీసుకెళ్ళే ప్రధాన వనరు అయిన రాజకాలువను పూడ్చేయడంతో ఈ పరిస్థితి దాపురించిందని ప్రిన్సి పాల్ జయప్రకాష్‌రెడ్డి అన్నారు. గత 3నెలలుగా కళాశాలలోకి నీరు వస్తున్నాయని అధికారులకు తెలిపినా ఎవరూ పట్టించుకోలేదనీ, నామమాత్రంగా జెసిబితో ముందు భాగంలో మాత్రమే కాలువ తీసి చేతులు దులుపుకొన్నారు తప్పా శాశ్వత పరిష్కారం చూపలేదన్నారు. సంబంధిత అధికారులు స్పందించి కళాశాలలోకి నీరు రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. కాగా డివైఇఓ రఘుపతి కళాశాలను సందర్శించి యుద్ధప్రాతి పదికన పనులు జరిగేలా చర్యలు తీసుకొంటామని వెల్లడించారు.

# 24 నుంచి శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

## సూర్యప్రభవాహనం ప్రయోగాత్మక నిర్వహణ
## ఈనెల 24న ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు

తిరుమల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్తప్రతినిధి:
తిరుమలగిరులు వడ్డీకాసుల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతున్నాయి. ఈ ఏడాది జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల కార్యాచరణను టిటిడి పాలకమండలి రూపొందించింది. వాహనసేవలను ఆలయమాఢ వీధుల్లో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంపై, భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవలవీక్షణకు సౌకర్యాల కల్పనపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి చకచకా ఏర్పాట్లు చేయిస్తున్నారు. ఇప్పటికే వాహనమండపం, స్వర్ణరథం, రథం మరమ్మతులతో సిద్ధం చేశారు. బుధవారం సాయంత్రం సూర్యప్రభవాహనం ఆలయమాఢవీధుల్లో ప్రయోగాత్మకంగా నిర్వహించారు. స్వామికి ఏడాది సెప్టెంబర్ 24వతేదీ నుంచి అక్టోబర్ 2వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేశారు. 28వతేదీ ఆదివారం రాత్రికి గరుడసేవ కు భక్తులు అశేషసంఖ్యలో విచ్చేసే అవకాశం ఉండటంతో విస్తృతంగా అదనపు ఏర్పాట్లు



చేస్తున్నారు. సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు రద్దుచశారు. సెప్టెంబర్ 24వతేదీన ధ్వజారోహణంరోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రాష్ట్రప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల్లో సెప్టెంబర్ 24వతేదీ రాత్రి తొలివాహనంగా పెద్దశేషవాహనం, సెప్టెంబర్ 28 గరుడసేవ, 31న స్వర్ణరథం, 1వతేదీ రథోత్సవం, 2న చక్రస్నానం జరుగుతాయి.



### గవర్నర్ జస్టిస్ నజీర్‌కు శ్రీవారి బ్రహ్మోత్సవ ఆహ్వానం

తిరుమల, సెప్టెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:
తిరుమలేశుని వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానిస్తూ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను టిటిడి అదనపుఈఓ చిరూమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వాగతించారు. బుధవారం సాయంత్రం విజయవాడలోని గవర్నర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీవారి తీర్థప్రసాదాలు అదనపు ఈఓ గవర్నర్‌కు అందజేశారు.

### సిఎంకు నబ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రిక అందజేత



తిరుమల, సెప్టెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:
ఏడుకొండల వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చే యాలని కోరుతూ సిఎం చంద్రబాబునాయుడుకు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వాగతం పలికారు. బుధవారం ఉదయం వెలగపూడిలోని ఆయన క్యాంపు కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుత ఆలయ అర్చ కులు వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం తిరుమ లేశుని ఆహ్వానపత్రికను, శ్రీవారి తీర్థప్రసాదాలు ఛైర్మన్ బిఆర్ నాయుడు సిఎంకు అందజేశారు. బోర్డుసభ్యురాలు జానకిదేవి ఉన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లు, సౌకర్యాలు సిఎంకు టిటిడి అధికారులు వివరించారు.

# విశ్వంను సృష్టించిన దేశ శిల్పిగా విశ్వకర్మ ప్రసిద్ధి

## - జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు

చిత్తూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:
విశ్వకర్మ విశ్వంను సృష్టించిన దేశ శిల్పిగా ప్రసిద్ధి అని జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు పేర్కొన్నారు. జడ్పీ కార్యాలయ ఆవరణలోని ఎన్టీఆర్ సమావేశ భవనంలో ఎపి వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో బుధవారం విశ్వకర్మ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడులు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి మాట్లాడుతూ ప్రపంచానికి సృష్టికర్త, శిల్పకళా నిపుణుడు, వాస్తుశాస్త్ర పితామహుడుగా గౌరవించబడే విశ్వకర్మ మహర్షి స్ఫూర్తి అందరికి మార్గదర్శకమన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, శిల్పకళ, వృత్తిపరమైన నైపుణ్యాలకు విశ్వకర్మ ఆరాధన ఎంతో ప్రేరణ ఇస్తోందన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మాట్లాడుతూ శిల్పకారులు, కళాకారులను గౌరవించుకోవాలన్నారు. విశ్వబ్రహ్మణులు తమ అత్యుత్తమ శిల్పకళా నైపుణ్యంతో కర్ర, ఇనుము, పిత్తళి, బంగారం వంటి వస్తువుల రూపకల్పనలో దశబ్దాలుగా తమ వృత్తి కొనసాగిస్తున్నారని, వీరి శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తోందని, అలాగే నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, మౌళిక వసతులు అందించి



భరోసా కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, ఎపి రాష్ట్ర విశ్వబ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ, బీసీ కార్పొరేషన్ స్టేట్ జాయింట్ డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ అచ్చారి, ఉమ్మడి విశ్వబ్రహ్మణ రాష్ట్ర డైరెక్టర్ దశరథ అచ్చారి, నాయిబ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివ, చిత్తూరు జిల్లా విశ్వబ్రహ్మణ సంఘ అధ్యక్షులు దయానందాచారి, జిల్లా కోశాధికారి హేమచంద్రాచారి, జిల్లా అధ్యక్షులు తిరుమల అచ్చారి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్ పొన్నా, కార్పొరేటర్లు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## భార్యపై కత్తితో దాడి చేసిన భర్త.. పరిస్థితి విషమం

కుప్పం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



కట్టుకున్న భార్యపై భర్త విచక్షణా రహితంగా కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరచగా ఆమె పరిస్థితి కొంత ఆందోళనకరంగా మారింది. ఈ సంఘటనకు సంబంధించి అర్బన్ సిఐ శ oకరయ్య తెలిపిన మేరకు వివరాలిలా.. బైరప్ప కొటాలుకు చెందిన కీర్తి (19)కు తమిళనాడు రాష్ట్రంకు చెందిన రాజేష్‌తో వివాహమైంది. ఈమె డెలివరీ కోసం పుట్టింటికి వచ్చింది. ఈ నేపథ్యంలో భార్యను చూసేందుకు వచ్చిన రాజేష్ కత్తితో భార్య కీర్తి ముఖం, శరీరంపై విచక్షణారహితంగా దాడి చేశాడన్నారు. దీంతో కీర్తి తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం కుప్పం పిఇఎస్‌కు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజల ప్రాణ రక్షణకే ఎలిఫెంట్ జోన్

## సబ్ డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి



పలమనేరు టౌన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:
ప్రజల ప్రాణ రక్షణకే పలమనేరు మండలం పెంగరగుంట వద్ద కుంకీ ఏనుగులతో ఎలిఫెంట్ జోన్ ఏర్పాటు చేశామని డిసిఎఫ్ చైతన్యకుమార్‌రెడ్డి అన్నారు. ఈ నెల 13న ఒంటరి ఏనుగు పలమనేరు, గంగవరం మండలాల్లో భీభత్సం సృష్టించడం, అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ సుకుమార్ తీవ్రంగా గాయపడ్డ విషయం తెల్సిందే. దీంతో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు డిసిఎఫ్ చైతన్య కుమార్‌రెడ్డి బుధవారం పలమనేరుకు విచ్చేశారు. గాయపడ్డ సుకుమార్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి డిశ్చార్జి కావడంతో ఆయనను పరామర్శించారు. ఒంటరి ఏనుగు అటవీశాఖ ఉద్యోగిపై దాడి చేసిన ప్రదేశం పరిశీలించారు. అలాగే పెంగరగుంట వద్ద ఎలిఫెంట్ జోన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒంటరి ఏనుగు హటాత్తుగా ప్రవేశించడం వల్లనే ఈ దారుణం జరిగిందన్నారు. ఏనుగుల దాడుల వల్ల ఓ ఒక్కరి ప్రాణాలు పోకూడదన్న ఉద్ధేశ్యంతోనే పెంగరగుంట వద్ద దాదాపు 20 కుంకీ ఏనుగులను కర్నాటక నుండి రప్పించి ఎలిఫెంట్ జోన్ ఏర్పాటు చేశామన్నారు. పలమనేరు పరిసర ప్రాంతాల్లో తరచూ ఏనుగుల దాడుల వల్ల పంట నష్టాలు, ప్రాణ నష్టాలు జరిగేవని ఈ విషయం దృష్టిలో వుంచుకొనే అవసర మైనపుడు కుంకీ ఏనుగులను వినియోగిస్తున్నామని ప్రజలు ఇక ఆందోళన చెందకుండా నిర్భయంగా వుండవచ్చని సూచించారు. గాయపడ్డ సుకుమార్ కుటుంబాన్ని అటవీశాఖ తరపున అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. సబ్ డిఎఫ్ఓ వేణుగోపాల్, ఎఫ్ఆర్ఓ నారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

## వి.కోటలో ఉద్యానవన అధికారి ఉన్నారా..?

### - అందుబాటులో లేని హెచ్ఒపై రైతుల ఆగ్రహం !!

వి.కోట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త
ఉద్యానవన, వాణిజ్య పంటల సాగుకు నిలయమైన వి.కోట మండలంలో ఉద్యానవన శాఖ అధికారి ఉన్నారా లేరా అనే అనుమానాలను రైతులు వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారి రైతులకు అందుబాటులో లేకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రబీ సీజన్ ప్రారంభం అవుతుండడంతో రైతులు అరటి, బంగాళాదుంప సాగుపై దృష్టి సారిస్తారు. కాగా పంటలసాగుకు సంబంధించి సంబంధిత అధికారులు రైతులకు విత_నాలు, పిలకల ఎంపిక, ఎరువులు, సస్యరక్షణ యాజమాన్యం తదితరాలపై అవగాహన కల్పించాల్సి ఉంది. అయితే మండల ఉద్యానవన అధికారి ఉన్నారా లేరా అనే విషయం కార్యాలయంలో సైతం చెప్పడం లేదని రైతులు వాపోతున్నారు. సంబంధిత అధికారి పలమనేరులోనే ఉంటు న్నారని రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతులకు అందుబాటులో ఉద్యానవన అధికారి ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో పవిత్ర ప్రతిష్ట



వడమాలపేట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:
శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాల్లో భాగంగా బుధవారం శాస్త్రోక్తంగా పవిత్ర ప్రతిష్టను నిర్వహించారు. ఉదయం యాగశాలలో అకల్మష ప్రాయశ్చిత్తం, పంచగవ్య ప్రాసన చేపట్టారు. అనంతరం యాగశాలలో వైదిక కార్యక్రమాల అనంతరం స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం శ్రీవారిని తిరుచ్చి వాహనంపై తిరువీధి ఉత్సవం నిర్వహించారు. రాత్రి పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. 18వ తేదీ గురువారం స్వామివారికి పవిత్ర సమర్పణ చేపడుతారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, సూపరింటెండెంట్ శ్రీవాణి, ఆలయ అధికారి వేణుగోపాల్, ఆలయ ప్రధాన అర్చకులు సూర్యకుమారాచార్యులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతోనే సమాజంలో గుర్తింపు



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త
నిరుపేదలకు అందించే సేవలతోనే సమాజంలో గుర్తింపు వస్తుందని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కోలా ఆనంద్‌కుమార్ అన్నారు. బుధవారం ప్రధాని నరేంద్రమోదీ 75వ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన పక్షోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. పట్టణంలోని సరస్వతి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి తిరుపతిజిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ హాజరయ్యారు. ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించగా మొదటి రక్తదాతగా ఉపాధ్యక్షుడు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ అందించారు. ఈ కార్యక్రమాల్లో సామంచి శ్రీనివాసులు, బి.చంద్రప్ప, కండ్రిగ ఉమ, చాగణం శైలజ, కొండేటి గోపాల్, మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, వాసుయాదవ్, హరీష్‌రెడ్డి, వేడాం కృష్ణయ్య, భాగీర్తి వెంకటేష్, తిరుమలశెట్టి నరేష్, పుల్లయ్యానాయుడు, గరికపాటి రమేష్‌బాబు, కూనాటి నాగరాజు, కోనేటి అయ్యప్ప, చందూ రాయల్, పుణ్యం ఢిల్లికుమార్, మోదుగుల నాగరాజు, భరత్ నాయుడు, రవి రాయల్, చోటు, బాలాజి పవన్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరాన్ని డిఎంహెచ్ఓ బాలకృష్ణనాయక్ పర్యవేక్షించి అభినందించారు. శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరిం టెండెంట్ మురళీకృష్ణ, మెడికల్ ఆఫీసర్‌మధు, సిబ్బంది ఉమాదేవి, మణెమ్మ, జయబాలాజి, సాజిద, సుభాష్, శ్రీకాళహస్తి జ్ఞాన ప్రసూనాంబ నర్సింగ్ పాఠశాల విద్యార్తులు సహకరించారు.

## సిఎం చంద్రబాబు కృషితో
# పారిశ్రామిక వాడగా కుప్పం

### - ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం
### - రైతులకు భూపరిహారంగా 10.84కోట్ల చెక్కులు పంపిణీ !!



కుప్పం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త
సిఎం చంద్రబాబునాయుడు కృషితో కుప్పం ప్రాంతం పారిశ్రామిక కేంద్రంగా మారుతోందని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. మంగళవారం పొగురుపల్లి వద్ద పరిశ్రమల కోసం భూములిచ్చిన రైతులకు 10.84కోట్ల రూపాయల పరిహారంను ప్రభుత్వం తరపున రైతులకు చెక్కుల రూపంలో ఆర్డీఓ శ్రీనివాసులు రాజు, టిడిపి మండల అధ్యక్షుడు బాబులతో కలసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుతో ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. అలాగే సుస్థిర ఆర్థిక ప్రగతి దిశగా పయనించవచ్చనా న్నరు. ప్రభుత్వం పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపైప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కుప్పాన్ని ఆదర్శ నియోజకవర్గం చేయాలనే లక్ష్యంతో సిఎం చంద్రబాబునాయుడు పని చేస్తున్నారన్నారు. పరి శ్రమల ఏర్పాటుకు భూములు ఇచ్చి సహకరించిన రైతులను అభినందించారు. కుప్పంలో ఎయిర్‌పోర్ట్ సైతం రానుందన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## తిరుపతిలో ప్రభుత్వ కళాశాల స్థాపనకు స్థలం కేటాయించండి



తిరుపతి విద్య, సెప్టెంబర్ 17 ప్రభాత వార్త:
తిరుపతిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించి వెంటనే నిర్మాణం చేపట్టి వచ్చే విద్యా సంవత్సరానికి అందుబాటులోకి తేవాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హేమాద్రి యాదవ్ మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జే సి శుభం బన్సల్ ని కలిసి ఆయనకి సమస్యను వివరించారు. ఆయన మాట్లాడుతూ తిరుపతి విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ కూడా ఎన్ని సంవత్సరాలుగా తిరుపతిలో జూనియర్, డిగ్రీ కళాశాలలో ముఖ్యంగా ప్రభుత్వ సంబంధించిన లేకపోవడం వలన తిరుపతి నియోజకవర్గ పేద విద్యార్థులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థులు ప్రభుత్వ విద్యను అందుకోవడంలో వారికి ఒక అందని ద్రాక్ష లాగా తయారయిందని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని చెప్పి కోరడం జరిగింది. ఇదే సమస్యపై గతంలో కలెక్టర్ ని కోరడం జరిగింది అని తర్వాత విద్యాశాఖ మంత్రి ని కలిసి వివరించడం జరిగిందని చెప్పారు. తర్వాత స్థానిక శాసనసభ్యులైనటువంటి అరని శ్రీనివాసులుని కూడా కలిసి ఈ సమస్యపై వివరించడం జరిగిందని తెలియజేశారు. కార్యక్రమంలో సుధాకర్, తిరుమలేష్, మహేంద్రనాయక్, జ్యోతి ప్రకాష్ తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.



# స్వర్ణముఖికి నీళ్ళ సోయగం

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డు నుంచి ప్రవహిస్తున్న జీవనది స్వర్ణముఖికి బుధవారం పాయగా నీళ్లు చేరింది. తిరుపతి, పాపానాయుడుపేట పరిసరాల్లో సోమ, మంగళ వారాల్లో భారీ వర్షాలు కురవటంతో స్వర్ణముఖి నదికి వరద నీరు చేరింది. నిన్న మొన్నటి వరకు మురికి నీళ్ళతో దర్శనమిచ్చిన స్వర్ణముఖికి బుధవారం వరద నీరు చేరటంతో కన్నుల విందుగా మారింది. సాధారణంగా అక్టోబర్ నుంచి ఈ ప్రాంతాల్లో ఈశాన్య రుతుపవనాల వల్ల సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో నదికి వరదరావటం జరుగుతుంది.

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు



**శాంతిపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బిజెపి నేతలు ఘనంగా జరిపారు. స్థానిక పిహెచ్‌సిలో రోగులకు పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కాశీనాథ్, మండల అధ్యక్షుడు గజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 36లక్షలతో నూతనంగా సోలార్ కంచె ఏర్పాటు

**రామకుప్పం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** అటవీ ప్రాంతమైన గొల్లపల్లి ప్రాంతంలో ఏనుగుల నిరోధానికి నూతనంగా 36లక్షలతో సోలార్ కంచె నిర్మాణంకు బుధవారం మండల టిడిపి అధ్యక్షుడు ఆనందరెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కావలి మడుగునుంచి గొల్లపల్లి, పిఎంకె తాండా వరకు నాలుగు కి.మీ.ల మేర కంచె ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అటవీ అధికారి హరికుమార్, రెస్కో వైస్ ఛైర్మన్ విశ్వనాథ్, ఎంపిపి సులోచన గుర్రప్ప, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కృష్ణానాయక్, పిఎసిఎస్ ఛైర్మన్‌మహ్మద్‌రఫీ, నేతలు శ్రీనివాసులుగౌడు, భూపతి, మురళి, సుబ్రమణ్యం, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**రామకుప్పం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** స్థానిక ఎంఆర్‌సి భవనం వద్ద బుధవారం ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈసందర్బంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూజలు చేశారు. టిడిపి మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయా లన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలనుబలోపేతం చేస్తోందన్నారు.ఎంపిడిఒ లక్ష్మీకాంత్, రెస్కో వైస్ ఛైర్మన్ విశ్వనాథ్, నేతలు నరసింహులు, సీతాపతి, గుర్రప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



**కుప్పం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** గ్రామ సచివాలయాలకు వచ్చే ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు.బుధవారంచెక్కునత్తంసచివాలయంలో పంచాయతీ సమన్వయ కమిటీ నేతలతో సమావేశం నిర్వహించారు. కమిటీ సభ్యులు ప్రతిరోజు ఇద్దరు సచివాల యంలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారంకు చొరవ చూపాలన్నారు. అనంతరం స్థానిక నేతలు ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నేతలు చెక్కునత్తం మణి, కనకరాజు, బీరప్ప, దేవేంద్ర,మునిరత్నం, వెంకటాచలం, బాలు, మాదేష్, రాము పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం చొరవ



**కుప్పం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** రైతుల సంక్షేమానికి సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంటోందని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్‌లో వ్యవసాయ, ఉద్యానవన, చేనేత శాఖాధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, ముని స్పల్ ఛైర్మన్ సెల్వరాజ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రైతుల ఉత్పత్తులకు మార్కెటింగ్ వసతి కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో ఉద్యానవనశాఖ జిల్లా అధికారి మధుసూదన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి మురళీ కృష్ణ, ఎడి పల్లవి, పాల్గొన్నారు.

## ప్రధాని మోడి జన్మదినం పురస్కరించుకుని అల్పాహారం అందజేత



**చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** ప్రధామంత్రి నరేంద్రమోడి జన్మదినం పురస్కరించుకుని బుధవారం తెలుగుదేశం నాయకులు వసంత్‌కుమార్, జిల్లా సీనియర్ బిజెపి నాయకులు చిట్టిబాబు కొల్లాలు చిత్తూరు రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం అందజేశారు.వసంత్‌కుమార్, చిట్టి బాబు కొల్లాలు ప్రధాని మోడి జన్మదినంను పురస్కరించుకుని వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పంచి పెట్టారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేలా విద్యాబోధర



**గుడిపాల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేలా వారికి విద్యాబోధర చేయాలని డివైఇఒ ఇందిర ఉపాధ్యాయులను సూచించారు. మండల పరిధిలోని ఎన్ఆర్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాలను బుధవారం డివైఇఒ ఇందిర అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా డివైఇఒ ఇందిర పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం చేపట్టి విద్యార్థులతో ఉపాధ్యాయులు బోధించే పాఠాలు అర్థం అవుతున్నాయా! లేదా! అని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ దుర్వాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోగులకు అందుబాటులో వుండి వైద్యం

**గుడిపాల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** రోగులకు అందుబాటులో వుండి వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి గుడిపాల పిహెచ్‌సి డాక్టర్, సిబ్బందిని ఆదేశించారు. గుడిపాల పిహెచ్‌సిని బుధవారం డిఎంహెచ్‌ఒ డాక్టర్ సుధారాణి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆమె పిహెచ్‌సిలోని పలు రికార్డులను పరిశీలించారు. అలాగే రక్త పరీక్షలు నిర్వహించే గది, కాన్పులు జరిగే గదిని డిఎంహెచ్‌ఒ తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పిహెచ్‌సిలో కాన్పుల సంఖ్య పెంచడానికి కృషి చేయాలన్నారు. పిహెచ్‌సిలో 24 గంటలకు సిబ్బంది అందుబాటులో వుండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అలాగే స్వస్థనారి శక్తివంతమైన కుటుంబ అభియాన్ కార్యక్రమంను సమిష్టిగా విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య, ప్రవీణలు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ అనూష, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓగా వనజ బాధ్యతలు స్వీకరణ

**శ్రీరంగరాజుపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** ఎస్ఆర్ పురం మండల ఎంపిడిఓగా కె.వనజ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నారాయణవనం ఎంపిడిఓ కార్యాలయ ఎఓగా విధులు నిర్వహిస్తున్న కె.వనజ పదోన్నతిపై ఎస్ఆర్ పురం ఎంపిడిఓగా బదిలీ అయ్యారు. ఇది వరకు ఇక్కడ ఎఓ మురళి ఇన్‌ఛార్జీ ఎంపిడిఓగా విధులు నిర్వర్తించేవారు. ఈ మేరకు ఎంపిడిఓగా వనజ రావడంతో ఆమెకు ఇన్‌ఛార్జీ ఎంపిడిఓ మురళి బాధ్యతలు అప్పగించారు.

## ఎరువుల దుకాణంపై విజిలెన్స్ దాడులు



**యామదరి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** మండల కేంద్రం యాదమరిలోని మన గ్రోమోర్ సెంటర్‌పై బుధవారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వ హించారు. ప్రస్తుతం యూరియా కొరత తీవ్రంగా వుండటం, ఈ దుకాణం నుండి యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలివెళ్తుందనే ఫిర్యాదులు అందడంతో ఆ దుకాణంపై బుధవారం విజిలెన్స్ అధికారులు ముకుమ్మడిగా దాడులు నిర్వహించారు. ఈ సందర్బంగా విజిలెన్స్ అధికారులు దుకాణంకు సంబంధించి ఎరువుల అమ్మకాలపై నిర్వహిస్తున్న ఇన్వాయిస్‌లు, స్టాక్ రిజిస్టర్లు, భౌతికంగా ప్రస్తుతం షాపులో వున్న ఎరువుల నిల్వలు, రైతులకు జారీ చేసిన బిల్లులను సుదీర్ఘంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో ఎరువుల దుకాణంలో భౌతిక స్టాక్, రిజిస్టర్, ఆన్‌లైన్ రికార్డులు పక్కాగా వున్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించి సంతృప్తి వ్యక్తం చేశారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి రామాంజనేయులురెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## రోబోటిక్స్‌లో కొత్త దిశలు ఆవిష్కరణ

**చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** రోబోటిక్స్‌లో కొత్త దిశలను ఆవిష్కరించడానికి పరిశోధనలు చేయాలని అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ వినోద్‌భట్ పేర్కొన్నారు. ది అపోలో యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో బుధవారం రోబోటిక్స్ యూజింగ్ ఆర్దువినో అండ్ యాప్ డెవలప్‌మెంట్‌పై రెండు రోజుల హ్యాండ్స్ ఆన్ వర్క్‌షాప్‌ను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ వినోద్‌భట్ ప్రారంభించారు.25 సంవత్సరాల క్రితం ఎవ్వరు ఊహించనది, నేడు రోబోలు సాధిస్తున్నాయన్నారు. నేటి విద్యార్థులు రేపటి ప్రొఫెషనల్స్‌గా రోబోటిక్స్‌లో కొత్త దిశలను ఆవిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వర్క్‌షాప్‌లో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సేతురామ సుబ్బయ్య, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ డి.జగదీషన్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ రామయ్య ఇటుమల్ల, కో-ఆర్డినేటర్లు డాక్టర్ శ్రీరామన్, డాక్టర్ సంగీతలు పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.

## స్వస్తి నారీ-స్వశక్తి పరివార్



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరాంనగర్‌కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యశాఖ సారథ్యంలో ప్రభుత్వం ప్రకటించిన స్వస్తి నారీ స్వశక్తి పరివార్ కార్యక్రమాల్లో భాగంగా వైద్య సిబ్బందికి అవగాహన సమావేశంను సిడిపిఒ శాంతి దుర్గ సారథ్యంలో అవగాహనసదస్సును ఏర్పాటు చేసారు. దుర్గ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన సందర్భంగా నిర్వహిస్తున్న పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు.స్థూల కాయం,రొమ్ముక్యాన్సర్ ఇతర కార్యక్రమాలను పరిశీలించారు.మగవారిని పిల్లల సంరక్షణకు సంబంధించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యూట్రీషన్ స్టాల్‌ను ఏర్పాటు ,చేసారు. గర్భిణి మహిళలకు వివిధ రకాల వైద్యపరీక్షలుజరిపారు.ఈ కార్యక్రమాల్లో ఎంఇఒ భువనేశ్వరి వార్డు నెంబర్ మోహన్,సూపర్‌వైజర్ హరిత,మంజుల అంగన్‌వాడి,ఎంఎన్‌ఎంలు, ఆశావర్కర్లు మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ర్యాగింగ్ లాంటి దుశ్చర్యలకు పాల్పడరాదు : డిఎస్పీ



**కుప్పం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** విద్యార్థులు ర్యాగింగ్ లాంటి దుశ్చర్యలకు పాల్పడరాదని కుప్పం డిఎస్పీ పార్థసారథి సూచించారు. మంగళవారం స్థానిక వైసి జేమ్స్ ఎన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్‌లో యాంటీ ర్యాగింగ్ -యాంటీ డ్రగ్ కార్యక్రమం నిర్వహించారు. డిఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉ ండాలన్నారు. కార్యక్రమంలో అర్బన్ సిఐ శంకరయ్య, ప్రిన్సిపాల్ జగన్నాధరావు, అధ్యాపకులు రామకృష్ణ, బాబుజి నాయక , ఇమానుయేల్, మాణిక్యం, హుసేన్,పిడి ఇన్‌చార్జ్‌ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకుని పరామర్శ



**పలమనేరు టౌన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** సిపిఐ సీనియర్ నాయకుడు పలమనేరు నియోజకవర్గం కార్యదర్శి కామ్రేడ్ చెన్న కేశవులును బుధవారం జిల్లా సిపిఐకార్యదర్శి నాగరాజు పరామర్శించారు. పలమనేరుకు చెందిన చెన్నకేశవులు కొంతకాలంగా అనారోగ్యంతో ఇంటివద్దనే వున్నారు. విషయం తెలుసుకున్న నాగరాజు పలమనేరుకు విచ్చేసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పలమనేరు పట్టణ కార్యదర్శి బుర్ర మంజునాథ్, నాయకులు రమేష్, రామ్మూర్తి, గుడియాత్తం ఎఐవైఎఫ్ అధ్యక్షుడు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 20న ప్రత్యేక వైద్య ఆరోగ్యశిబిరం

**పలమనేరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 20న ఉచిత ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం, 29న రక్త దాన శిబిరం ఉంటుందని వైద్యాధికారి మమతారాణి ఓ ప్రకటనలో తెలిపారు. స్వస్థ నారీ-శక్తి వంతమైన కుటుంబం పేరుతో ఈ వైద్య ఆరోగ్య శిబిరం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు, యువతులు, గర్భిణీ స్త్రీలు, వయో వృద్ధులు, పిల్లలు ఇంకా కుటుంబ సభ్యులు ఆరోగ్యం కోసం ఈ శిబిరంలో చికిత్సలు ఉంటాయన్నారు. అలాగే 29న స్వచ్ఛంద రక్త దాన శిబిరం ఉంటుందని ఆసక్తి గల వారు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

## పేకాట రాయుళ్ళు అరెస్టు : రూ.7200 స్వాధీనం

**పలమనేరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** పలమనేరు మండలం కొలమాసనపల్లె వద్ద మంగళవారం రాత్రి పేకాటలాడుతున్న 5 మందిని పోలీసులు అరెస్టు చేసి వారి నుండి రూ.7200 స్వాధీనం చేసుకున్నారు. గ్రామ సమీపంలోని చింతచెట్టు వద్ద రెడ్డెప్ప, గంగాధర్, చంద్ర, సుబ్బరామప్ప, బాలసుబ్రమణ్యం పేకాటలాడుతుండగా అందిన సమాచారం మేరకు పలమనేరు సిఐ మురళీమోహన్ ఎస్ఐ లోకేష్ సిబ్బందితో వెళ్ళి అరెస్టు చేశారు.

## ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

**సోమల సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త)** భారతదేశ పు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను సోమల మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పూనూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ గన్న మదన్ మోహన్ బాబు ఆధ్వర్యంలో సోమల బస్టాండులో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్డు పంపిణీ చేశారు. పెద్ద ఉప్పరపల్లిలో మండల భాజపా అధ్యక్షుడు హేమగిరి రాయల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు బిజెపి నాయకులు విశ్వనాథ నాయుడు శ్రీనివాస నాయుడు, రామ్మూర్తి పాల్గొన్నారు

## స్కూల్ గేమ్స్‌కు విద్యార్థులు ఎంపిక



**సదుం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** గత రెండు రోజులుగా సదం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు వివిధ క్రీడలలో జిల్లా స్థాయి డివిజనల్ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించారు. డివిజనల్ స్థాయిలో కబడ్డీ పోటీలకు పదవ తరగతి విద్యార్థులు ధరణిధర, మహేంద్ర నాయుడు, సుజిత్ కుమార్‌లు, కోకో జట్టుకో తులసి రెడ్డి వాలీబాల్ జట్టుకు వెంకటేశ్వర, చరణ్, రామ్ చరణ్, అథ్లెటిక్స్ కు మహేందర్ నాయుడు, అసిఫా ,తులసి ,జాహ్నవి, యోగశ్రీ, లిఖిత లు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయుడుబిసుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ ఎంపికలో పిడి ఉపాధ్యాయులు భాస్కర్, నౌ షధాలీ పాల్గొన్నారు.

## ఆరోగ్య విషయంలో పిఎం, సిఎంలను ఆదర్శంగా తీసుకోవాలి



**చిత్తూరురూరల్, సెప్టెంబరు 17ప్రభాతవార్త:** ఆరోగ్య విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడులను ఆదర్శంగా తీసుకోవాలని, 75సంవత్సరాల వయస్సులోను నిత్యయ వ్వనంగా, ఎంతో ఉత్సాహంగా ప్రజల కోసం కష్టపడు తున్నారని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పేర్కొ న్నారు. బుధవారం ప్రధాని పుట్టినరోజు సందర్భంగా చిత్తూరు ప్రధాన ప్రభుత్వఆసుపత్రి నందు నిర్వహించిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పౌష్టికాహార ప్రదర్శనను తిలకించి, గర్భవతులకు పండ్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, డిఎంహెచ్ఓ సుధారాణి, కమీషనరు నరసింహప్రసాద్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**చిత్తూరురూరల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చిత్తూరు పట్టణం తపోవనం పాఠశాలలో విద్యార్థులతో కలసి కేక్ కట్ చేసిననంతరం అల్పాహారం అందించి వారితో కలసి భుజించారు. అలాగే పిల్లలతో కలసి పోస్ట్ కార్డు ద్వారా ప్రధానమంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, భాజపా నాయకులు అట్లూరిశ్రీనివాసులు, త్యాగరాజులు, చిట్టిబాబు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిత్తూరును ఆదర్శంగా తీర్చిదిద్దుదాం



**చిత్తూరురూరల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** చిత్తూరును ఆదర్శంగా తీర్చిదిద్దడానికి నగర ప్రజలు, యువత, నాయకులు అంతా కలసి కట్టుగా నడుం బిగించాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పిలుపునిచ్చారు. స్వచ్ఛతాహి సేవ 2025 కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ర్యాలీని మేయర్ అముదతో కలసి ఎమ్మెల్యే ప్రారంభించారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాల్లో భాగంగా అక్టోబరు 2వ తేది వరకు ప్రత్యేక పారిశుధ్యకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు, యువత భాగస్వాములై ఎక్కడా చెత్త లేకుండా చూడాలన్నారు. . చెత్తలేని నగరంలా చిత్తూరును తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ ర్యాలీలో కమీషనరు నరసింహప్రసాద్, సహాయ కమీషనరు ప్రసాద్, ఎంహెచ్‌వో డా.లోకేష్, ఏసిపి నాగేంద్ర, మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మెన్ త్యాగరాజులు, కార్పొరేటర్లు ఇందు, శశి, భాజపా నాయకులు అట్లూరిశ్రీనివాసులు, తెదేపా నాయకులు వెంకటేష్‌యాదవ్, నరేష్‌చౌదంరి, పచ్చయప్ప, సబితా, రాణి, లీలావతి, రాజేశ్వరి ఇతర అధికారులు, నాయకులు, నగరపాలక ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అరగొండలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ వైద్యశిబిరం



**తవణంపల్లె, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అరగొండ పైమాఘం గ్రామంలో బుధవారం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ వైద్యశిబిరం నిర్వహించారు. మండల వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మోహన్‌వేలుల ఆధ్వర్యంలో ఈశిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలకు రక్తపోటు, మదుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, తల్లిబిడ్డల సేవలు, వయో వృద్దుల ఆరోగ్యసేవలు, కి శోరి బాలికల వైద్యసేవలు, క్షయవ్యాధి స్క్రీనింగ్, ఆయుష్‌సేవలు, టీకాల కార్యక్రమం వంటి వైద్యసేవలను అందించారు. ఈకార్యక్రమంలో సీహెచ్ఓ జ్ఞానశేఖర్, మండల టీడీపీ అధ్యక్షులు వెంకటేశ్వర చౌదరి, మండల నాయకులు పైమాఘం ఎ.రఘుపతి యూనిట్ ఇన్‌చార్జి శ్రీనివాసులు, అరగొండ సింగిల్ విండో అధ్యక్షుడు ఎ.రంజిత్‌రెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు,

## అనారోగ్యంతో ఉపాధ్యాయురాలి ఆకస్మిక మృతి



**తవణంపల్లె, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** మండలం లోని అరగొండ బాలకోన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న బి.సుహాసిని (57) అనారోగ్యంతో బుధవారం ఆకస్మికంగా మృతి చెందింది. గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో అస్వస్థతకు గురైన సుహాసిని బుధవారం ఉదయం మృతి చెందింది. సుహాసిని ఆకస్మిక పట్ల ఎంఈఓ హేమలత, అరగొండ ఉన్నత పాఠశాల 1984 బ్యాచ్‌కు చెందిన ఆమె సహ పూర్వవిద్యార్థులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## ఆలయ ఆక్రమిత భూములు ఆర్డీఓచే పరిశీలన



**శాంతిపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** మండలంలోని మఠం పంచాయతీలో కురబ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ బసవేశ్వరస్వామి ఆలయంకు సంబం ధించి ఆక్రమణకు గురైన భూములను బుధవారం కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులురాజు పరిశీలి ంచారు. ఆలయంకు సంబంధించి ఆరు ఎకరాలకు పైగా భూమిని కొందరు అక్రమంగా తమ పేరిట పాసు పుస్తకాలు చేయించుకున్నట్లు ఆర్డీఓకు కురబ సంఘ నేతలు తెలిపారు. అనంతరం ఆర్డీఓ రికార్డుల్ని పరిశీలించి త్వరలోనే ఆలయ భూములు ఆలయానికే దక్కేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కురబ కార్పోరేషన్ డైరెక్టర్ రాజగోపాల్, కడ సభ్యుడు రామచంద్ర, రెస్కో వైస్ ఛైర్మన్ విశ్వనాథ్, ఏరియా ఆస్పత్రి సభ్యుడు మంజునాథగౌడు, ఎఎంసి డైరెక్టర్ సుబ్రమణ్యం, కురబ సంఘ అధ్యక్షుడు చంద్రశేఖర్, బీరేష్, మంజునాథ్, పార్థసారథి, కదిరప్ప పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## గిరిజన గోవిందం ఏర్పాటు చేయండి

గవర్నర్‌కు ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యుడు మునీంద్ర నాయక్ వినతి



**పుంగనూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో గిరిజన గోవిందంకార్యక్రమాలుప్రారంభించాలని జిల్లా ఎస్సీఎస్టీ కమిషన్ సభ్యులు బాణావతి మునేంద్రనాయక్ కోరారు. తిరుమలకు వచ్చిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను జిల్లా ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు మునేంద్రనాయక్ కలిసి మేరకు విజ్ఞప్తి చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానముల లో ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సంఘాల తరఫున రామకృష్ణ రాజకుమార్ శ్రీనివాసులు సరస్వతమ్మ హరికృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ కీర్తి పతాక నరేంద్ర మోడీ



**పుంగనూరు రూరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** అద్దాల అనంతరం భారతదేశానికి పూర్వ వైభవం వచ్చిందని, దాని మోడీ భారత దేశ కీర్తి పరాకాష్ట అని బిజెపి పట్టణ అధ్యక్షుడు జగదీష్ రాజు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా బియం ఎస్ క్లబ్ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పుంగనూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారాయుడు,కూటమి నేతలు మాధవ్ రెడ్డి, నరేష్ రాయల్,చైతన్య రాయల్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పుంగనూరు నియోజక వర్గం ఇన్చార్జ్ మదాస్ లోకేష్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మల్లికా రాణి,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పెద్దమఠం బాబు, సీనియర్ నాయకులు చంద్ర రాజు, నాగరాజ, అరవ పల్లి వెంకటరెడ్డి, శివయ్య,రమేష్, మణి మొదలియార్, విజయ్ భాస్కర్ రెడ్డి,విజయ్, విశ్వనాథ రెడ్డి,మంజు, శరవణ,భాస్కర,నానబల కుమార్, రాజారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధానమంత్రి మోదీ జన్మదిన వేడుకలు



**వెదురుకుప్పం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ఆయన చిత్రపటంకు పాలాభిషేకం చేసి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ నియోజకవర్గం యువత అధ్యక్షులు గురసాల కిషన్‌చంద్ పాలాభిషేకం నిర్వహించారు.బిజెపి సీనియర్ నేత మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోడిరెడ్డి హనుమంత రెడ్డి, టిడిపి నియోజకవర్గం విభాగం అధ్యక్షులు బట్టే చాణిక్య ప్రతాప్, గ్రామకమిటీ అధ్యక్షులు బోడిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సినియర్ నాయకులు పుల్లూరు సుధాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, బీసీ మోర్చా అధ్యక్షులు మురళి, బిజెపి నాయకులు సోము, మురళి పాల్గొన్నారు.

## మా కళాశాలను కాపాడండి మహాప్రభో...!

-విద్యార్థుల ర్యాలీ నిరసన



**చౌడేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** వర్షపు నీటి నుంచి కళాశాలను కాపాడాలని కోరుతూ స్థానిక ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ర్యాలీ మండల పరిపాలన భవనం వద్ద నిరసన వ్యక్తం చేసారు. కొద్దిపాటి వర్షం కురిస్తేనే కళాశాలతోపాటు తరగతి గదుల్లోకి నీరు వస్తున్నాయనీ, విషసర్పాలు వస్తుండటంతో భయంగా వుందని విద్యార్థులన్నారు. కళాశాల చుట్టూ కాలువలు, కుంటలు ఆక్రమించుకొన్న వారిపై చర్యలు తీసుకొని నీరు రాకుండా శాశ్వత పరిష్కార మార్గం చూపాలని తహశీల్దార్ పార్వరతి, ఇన్‌ఛార్జీ ఎంపిడిఓ అహమ్మద్‌లకు వినతి పత్రాన్నందించారు. వెంటనే స్పందించిన తహశీల్దార్ పార్వతి కళాశాలను సందర్శించి, చుట్టూ ఆక్రమిత స్థలాను సర్వే చేయాలని రెవిన్యూ సిబ్బందికి సూచించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీగంధం చెట్టు నరికివేత



**చౌడేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** శ్రీగంధం చెట్టును అక్రమంగా నరికి, దొంగలించుకొని వెళ్ళిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. బాధిత రైతు మునీంద్ర కథనం మేరకు...మండలంలోని ఎ.కొత్తకోట పంచాయతీ అగ్రహారంకు చెందిన మునీంద్రకు పెద్దగుట్ట సమీపంలోని నల్లరాళ్ళవంక వద్ద వ్యవసాయ భూమి వుంది. అందులో వున్న 200కిలోల శ్రీగంధం చెట్టును రాత్రి సమయంలో వర్షం కురుస్తున్నప్పుడు గుర్తు తెలియని వ్యక్తులు మిషన్‌తో కోసుకొని ఎత్తుకెళ్ళారని రైతు తెలిపాడు.

## ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు



**చిత్తూరురూరల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడి 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 37వ డివిజన్ బిజెపి ఇన్‌ఛార్జీ జి.షణ్ముగం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. చిత్తూరు పట్టణం ఎంజిఆర్ వీధిలో షణ్ముగం ఏర్పాటుచేసిన మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భాజపా జిల్లా అధ్యక్షులు జగదీశ్వరనాయుడు మాట్లాడుతూ ఈనెల 17నుంచి అక్టోబరు 2వ తేది వరకు దేశవ్యాప్తంగా సేవాపక్షోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, నేడు పట్టణ వాసులకు పలు రకాల పూల మొక్కలు, పండ్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అట్లూరిశ్రీనివాసులు, మాజీ రాజ్యసభ సభ్యురాలు దుర్గారామక్రిష్ణ, ఎస్సీమోర్చా రాష్ట్ర నాయకులు రవికుమార్, మండల అధ్యక్షుడు గోకుల్ యాదవ్ పాల్గొన్నారు.

## వైభవంగా ప్రధాని జన్మదిన వేడుకలు



**పూతలపట్టు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త** భారత జాతి ముద్దుబిడ్డ భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టు మండల కేంద్రంలో భారత జనతా పార్టీ మండల అధ్యక్షులు ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బిజెపికార్యకర్తలసమూహంలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి శివాలయంలో కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు గుంటూరు మురళి, మాజీ మండల అధ్యక్షుడు చంద్రమోళి, బిజెపి సీనియర్ నాయకులు సోమశేఖర్ చౌదరి, జిల్లా ఉద్యమాన అధ్య క్షుడు శంకర్ నాయుడు, మండల ఉపాధ్యక్షులు భాస్కర్, బాలకృష్ణ బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**కుప్పం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** కుప్పం పట్టణం టిబి రోడ్డులో విశ్వ బ్రాహ్మణులు విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి చిత్రపటానికి పూజలు చేసారు. అనంతరం దాదాపు వెయ్యి మందికి అన్నదానం జరిపారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు శ్రీనివాసాచారి, స్థానిక విశ్వ బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు



**కుప్పం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** దేశ ప్రధాని నరే ంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను కుప్పం బిజెపి ఇన్‌చార్జ్, రెస్కో డైరెక్టర్ తులసినాథ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుప్పం ఏరియా ఆస్పత్రిలో రక్తదాన శిబిరాన్ని పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు ప్రారంభించారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఈసందర్బ ంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌కుమార్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌కన్నన్, బిజెపి నేతలు కాశీనాథ్, వడివేలు, ఆంజనేయప్ప,రాణిజనార్ధనరెడ్డి, నాగరాజు, బిఎం కుమార్, బాబు, ఎంఎస్ విజయకుమారి పాల్గొన్నారు.

## ప్రత్యేకావసరాలు గల పిల్లలకు ప్రభుత్వం అండ

**కుప్పం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** ప్రత్యేకావసరాలు గల పిల్లలకు సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బాలుర హైస్కూల్‌లో సమగ్ర శిక్ష అధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు వైద్య నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు ఉన్న వారికి తగు చేయూత అందిస్తామన్నారు. ఈసందర్బంగా అలిమ్కో వైద్యులు సుమారు 220మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, రెస్కో డైరెక్టర్ ఆర్ముగం, సమగ్రశిక్ష ఎపిసి వెంకటరమణ, నేతలు బాబు, రాజారాం, కదిరప్ప, కోఆర్డినేటర్ మధు, ఎంఇఒలు కుమారి, శ్రీదేవి, పాండియన్,సిఆర్‌పిలు, ఐఇఆర్‌పిలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడి జన్మదినం

**గుడిపాల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడి 75వ జన్మదినోత్సవ వేడుకలను బుధవారం మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా భారీ కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షురాలు రమ, మాజీ అధ్యక్షుడు సోమనాథ్, నాయకులు దేవా, మాధవ్, శేఖర్, పెరుమాళ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధాతప్త హృదయంతో "పల్లినేని అంత్యక్రియలు"

వేలాది మంది అశృనయనాల నడుమ అంతిమ యాత్ర



**చంద్రగిరి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** భాధాతప్త హృదయంతో డిసిఎంఎస్ చైర్మన్ పల్లినేని సుబ్రమణ్యం నాయుడు అంత్యక్రియలు పూర్తి చేశారు. మండల పరిధిలోని పనపాకంలో బుధవారం పల్లినేని అంత్యక్రియల ఘట్టాన్ని ఎంఎల్ఏ పులివర్తి నాని స్వయంగా పర్యవేక్షించారు. పల్లినేని మరణాన్ని జీర్ణించుకులేని ఎంఎల్ఏ పులివర్తినాని, పులివర్తి సుధారెడ్డి, పులివర్తి వినీల్ కన్నీంటిపర్యంతమయ్యారు. పల్లినేని సేవలను పార్టీ ఎన్నటికీ మరువబోదన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన చెందారు. పల్లినేని పార్థివ దేహంపై టిడిపి పతాకాన్ని కప్పి గౌరవంగా వీడ్కోలు పలికారు. పల్లినేని భౌతికకాయానికి ఎంఎల్ఏ అమర్‌నాద్ రెడ్డి, మాజీ ఎంఎల్‌సి దొరబాబు, డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు, వన్నెకుల రాష్ట్ర అధ్యక్షుడు సి.ఆర్.రాజన్, టిడిపి యువజన నాయకుడు పులివర్తి వినీల్, వైసిపి యువజన నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, పార్టీలకతీతంగా పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. వేలాధిగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు, నాయకుల అశృనయనాయల నడుమ ఎంఎల్ఏ పాడెన్నుమోసి,అంత్యక్రియలునిర్వహించి, కన్నీటి వీడ్కోలు పలికారు.

## ఏరియా ఆసుపత్రిలో 220 మందికి వైద్య పరీక్షలు



**చంద్రగిరి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** చంద్రగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి (సామాజిక ఆరోగ్య కేంద్రం) లో బుధవారం జరిగిన వైద్యశిబిరంలో 220 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన అభించింది. ఇందులో ప్రత్యేకించి మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో కేటగిరీల వారీగా పరిశీలిస్తే గైనకాలజీ, ఆర్థో, ఈఎన్‌టి, జనరల్, కంటి వైద్య పరీక్షలు, ఫిజియోథెరపీ విభాగాలకు సంబంధించి 220 మంది మహిళలు వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు ఆమె తెలిపారు.

## మేరుగ లీలావతమ్మ కర్మక్రియల్లో ఎంఎల్‌సి మురళీధర్

**రామచంద్రాపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** మేరుగ లీలావతమ్మ కర్మక్రియల్లో గూడూరు స్థానిక సంస్థల ఎంఎల్‌సి మేరుగ మురళీధర్ పాల్గొని నివాళులర్పిం చారు. బుధవారం తిమ్మరాజుపల్లిలోని మేరుగ లీలా వతమ్మ స్వగృహంలో జరిగిన కర్మక్రియల్లో పాల్గొని ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనం తరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదా ర్చారు. ప్రముఖ న్యాయవాదులు లీలాకృష్ణ, రాము, మేరుగ మధుసూదన్ రావు, మేరుగ బాలాజీ, డాక్టర్ రాజేష్‌కుమార్, డిటి చిన్నబ్బ, మన్మదరావు, వాసువరాజు, వేణుగోపాలరాజు, పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**రామచంద్రాపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** కుప్పం బాదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం జరిగిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరం నారాయణాద్రి హాస్పిటల్, కుప్పం బాదూరు పిహెచ్‌సి వైద్యులు సంయుక్తంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడానికి ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుప్పం బాదూరు ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో 104 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి డాక్టర్ తేజేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూర్ణ, టిడిపి నాయకులు శేఖర్ నాయుడు, తులసి బాబు నాయుడు, నాగభూషణం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ విద్యార్థినిని అభినందించిన ప్రిన్సిపల్



**తిరుపతి విద్య, సెప్టెంబర్ 17 ప్రభాత వార్త:** ఆంధ్ర 5వ బెటాలియన్ గర్ల్స్ కు చెందిన పద్మావతి డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థిని పి రుక్మిణిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ,అధ్యాపకులు అభినందించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి ఆల్ ఇండియా న్యూఢిల్లీ తల్సై నిక్ క్యాంప్ కు కళాశాల విద్యార్థిని ఎంపిక కావడం గర్వకారణమన్నారు. అలాటే గత నెలలో అనంతపురం వేధికగా జరిగిన ఏఐటీఎస్సీ విభాగంలో టెంట్ ఫిట్టింగ్ కాంపిటీషన్ లో తమ బృందంతో కలిసి బంగారు పతకం సాధించడం గర్వంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొని విద్యార్థినిని ఘనంగా సన్మానించి అభినందించారు.

## వర్సిటీకి గర్వకారణం



**తిరుపతి విద్య, సెప్టెంబర్ 17 ప్రభాత వార్త:** ఎస్వీయూ ఫిజిక్స్ విభాగం ప్రొఫెసర్ విజయ భాస్కర్ రావు ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ గా నియమితులు కావడం వర్సిటీ గర్వకారణమని హెడ్ ప్రొఫెసర్ దేవ ప్రసాద్ కొనియాడారు. గురువారం విజయవాడ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించనున్న ఆయనను బుధవారం ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘన సన్మానం



**తిరుపతి విద్య, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** ఎస్వీయూ ఫిజిక్స్ విభాగం ప్రొఫెసర్ ఎస్ విజయ భాస్కర్‌రావు ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్1 గా నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం వర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ గా ప్రొఫెసర్ విజయభాస్కర్ రావు ఎంపిక కావడం వర్సిటీకి గర్వకారణమని ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుర్రంకొండ శ్రీధర్, సుబ్రమణ్యం ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మీడియా కోఆర్డినేటర్ మనోజ్ కుమార్,సభ్యులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి నిరుపేదల పాలిట వరం

బొజ్జల బృందమ్మ



**తొట్టంబేడు,సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సిఎం సహాయ నిధిలో అందిస్తున్న ఆర్థిక సహాయం నిరుపేదల పాలిట వరంగా మారిందని మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ అన్నారు. బుధవారం ఆమె నిరుపేదలు వివిధ కారణాలతో ఇబ్బందులు పడ్డ సందర్భంగా శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి చొరవతో సిఎం సహాయనిధి నుంచి చెక్కులు సాధించారన్నారు. మండలంలోని చియ్యవరానికి చెందిన సుబ్బయ్య,రూ.40,786, ఏకాంబరం భార్యకు రూ.1,04,979లు కాసరం పంచాయతీగొట్టిపూడికి చెందిన రాధికకు రూ.1,72,105లు, పెద్ద సింగమాల గ్రామంలో వై.రవీంద్రరెడ్డికి రూ.1,29,231లు పూడి గ్రామంలో రామానాయుడుకు రూ.46,084, బొనుపల్లి గ్రామానికి చెందిన బి.జనార్ధన్‌కు రూ.81,739 కొత్త కండ్రిగ గ్రామానికి చెందిన వెంకటసుబ్బమ్మకు 40,041లు ల చెక్కులను అందించారు.ఈ చెక్కుల పంపిణి కార్యక్రమాల్లో రంగినేని చెంచయ్యనాయుడు, మురళీనాయుడు,కన్నలి ప్రతాప్‌రెడ్డి, కొన్నలి రమేస్, బాలాజి రెడ్డి,గ్రామ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## మహిళలకు మెరుగైన సేవలందించాలి



**శ్రీకాళహస్తిరూరల్,సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** గ్రామాలకు సంబంధించిన మహిళలకు పిహెచ్‌సిలలో మెరుగైన వైద్యసేవలందించాలని ఎంపేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ సుధీర్‌కుమార్ అన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు తాటిపర్తి రవీంద్రరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమం ప్రాధాన్యతను డాక్టర్ సుధీర్‌కుమార్ వివరిస్తూ మహిళలకు మెరుగైన వైద్యసేవలు, ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగా స్వస్త నారీ,సశక్త్ పరివార్ కార్యక్రమాలను రూపొందించినట్లు వివరించారు. అక్టోబర్ 2 వరకు సమగ్ర ఆరోగ్య ప్రచార సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు,కిషోర్ బాలికలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అంగన్‌వాడి కార్యకర్తలు,ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి తిరుపతి రహదారిలోని మిట్ట కండ్రిగ వద్ద బుదవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందినట్లు సిఐ డి.గోపి తెలిపారు.వివరాలు ఇలా ఉన్నాయి. మిట్ట కండ్రిగ వద్ద మధ్యాహ్నం టాటా ఎసి,మోటార్‌సైకిల్ ఢీకొంది.ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై వెళుతున్న కిరణ్, అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం, మోటార్‌సైకిల్ పై ఉన్న మరో వ్యక్తి మహేష్ అనే యువకుడు గాయాలతో ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.టాటాఏస్ నడిపిన జగదీష్‌పై కేసు నమోదు చేసినట్లు సిఐ గోపి తెలిపారు.ఈ ప్రమాదానికి సంబంధించి విచారణ జరుపుతున్నట్లు సిఐ గోపి వివరించారు.

## ప్రధాని మోదీ 75వ జన్మదిన వేడుకలు



**సత్యవేడు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** సత్యవేడు మండల కేంద్రంలో భారతదేశ ప్రధాని మోదీ 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలో మండల అధ్యక్షుడు బాలాజీ ఆధ్వర్యంలో మూడు రోడ్ల కూడలి వద్ద భారీ కేక్‌ను ఏర్పాటు చేసి బీజేపీ పార్టీ మండల నాయకులు, కార్యకర్తల మధ్య మోదీని జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు బండారు మోహన్‌బాబు, నెల్లూరు వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి మోదీ శ్రీకాంత్‌కుమార్, కార్యదర్శులు రవి, రాజాశెట్టి, యువ మోర్చా పార్థసారథి, గిరిధర్, సోషల్ మీడియా భువనేష్ తదితరులు పాల్గొన్నారు.

## నో స్టాక్...లబ్దిదారులకు తప్పని తిప్పలు

**సత్యవేడు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** సత్యవేడు తంతి తపాలా కార్యాలయంలో పది రూపాయల పోస్టల్ ఆర్డర్ లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. సమాచార హక్కు చట్టం కింద ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన సమాచారం పొందేందుకు విధిగా రూ.10 పోస్టల్ ఆర్డర్‌ని జత చేయాల్సి ఉంటుంది. కొద్ది రోజులుగా పోస్టల్ ఆర్డర్ లేకపోవడంతో పలువురు ఇబ్బందులకు గురవుతున్నారు. పోస్టల్ ఆర్డర్ విషయంపై తపాలా శాఖ అధికారులను ప్రశ్నిస్తే...నోస్టాక్...వస్తే ఇస్తాం...అంటూ సమాధానం ఇవ్వడం జరుగుతోంది.

## చంద్రన్న ప్రభుత్వం రాష్ట్రానికి కొండంత అండ : ఎమ్మెల్యే

**సత్యవేడు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** అమరావతిలో 10 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు స్వీకరించిన ఎమ్మెల్యే ప్రభుత్వానికి కొత్తగా 11 సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులు అందజేస్తున్న ఆ బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆదిమూలం స్పష్టం చేశారు. బుధవారం సత్యవేడు ఎమ్మెల్యే రాష్ట్ర రాజధాని అమరావతిలోని సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి చేరుకుని బాధితులకు సంబంధించిన 11 దరఖాస్తులను అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్‌కు అందజేశారు.

## ఘనంగా ప్రధానమంత్రి మోదీ జన్మదినం



**విజయపురం, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన విజయపురంలో బుధవారం పీఎం మోదీ జన్మదినవేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు చేశారు. విజయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిలకం ఈశ్వర్‌ప్రసాద్‌రెడ్డి పంచారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కైలాసం యాదవ్, మండల బీజేపీ అధ్యక్షుడు రాము, బీజేపీ నాయకులు పురుషోత్తంరెడ్డి, మణిరెడ్డి పాల్గొన్నారు.

## స్వస్థ నారి శక్తి కుటుంబ అభియాన్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**విజయపురం, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** మహిళలు స్వస్థనారి శక్తి కుటుంబ అభియాన్‌ను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారిణి వనజ పేర్కొన్నారు. మండలంలోని జగన్నాథపురం సచివాలయ కేంద్ర ఆవరణలో 55 మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ స్కీం పూర్తిగా మహిళల ఆరోగ్య సాధికారత కోసం రూపొందించిన కార్యక్రమమని, మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాణి, సీహెచ్‌వో భాగ్యలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహతిలో ధ్యాన మహాయజ్ఞ కార్యక్రమం



**తిరుపతి విద్య, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** విశ్వ శాంతి కోసం పీఎంసీ నిర్వహణలో బాగంగా స్థానిక మహతి ఆడిటోరియంలో బుదవారం ధ్యాన మహాయజ్ఞంలో రెండో రోజు నిర్వహించిన కార్యక్రమాలు అందరినీ విశేషంగా అలరించాయి. ధ్యాన మహాయజ్ఞం రెండో రోజు పిరమిడ్ ఆస్థాన విద్వాంసులు వయోలిన్ గణేష్ బృందంచే నిర్వహించిన సామూహిక అఖండ సంగీత నాద ధ్యానం అందరినీ విశేషంగా అలరించింది.ఈ ప్రాతః కాల ధ్యానంలో విశేష సంఖ్యలో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు, ధ్యానులు పాల్గొని ఎంతో శ్రద్ధగా మూడు గంటల పాటు అఖండ ధ్యానం చేసారు. సీనియర్ పిరమిడ్ మాస్టర్ ఓయూ రాము మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్రహ్మర్షి పత్రీజీ బోధించిన 5 కాన్సెప్ట్స్ అయిన ధ్యానం, స్వాధ్యాయం,సజ్జన సాంగత్యం,ఆచార సాంగత్యం,ప్రచారం గురించి వివరించారు. ధ్యాన మహాయజ్ఞంలో డాక్టర్ స్నేహ భగవద్గీత శ్లోకాల ద్వారా ధ్యానులకు అధ్భుతమైన భగవద్గీత జ్ఞానాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కార్తికేయన్,మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ కుమార్, సంగీత బాబు, తదితరులు పాల్గొన్నారు.

## టీబి రోగులకు కిట్లు పంపిణీ చేసిన పిసిరాయలు



**తిరుపతి విద్య సెప్టెంబర్ 17 ప్రభాత వార్త:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు తిరుపతిలో ఘనంగా నిర్వహించారు.స్థానిక గాంధీ రోడ్‌లోని కస్తూర్బా గాంధీ ట్రస్ట్ కార్యాలయ ప్రాంగణంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి రాయలు ఆధ్వర్యంలో జరిగిన ఈ స్థానిక ప్రజలు,వైద్యులు,ట్రస్ట్ సభ్యులు,సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్బంగా డాక్టర్ పిసి రాయలు నేతృత్వంలో టిబి వ్యాధితో బాధపడుతున్న రోగులకు సుమారు 100 కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ ఎయిడ్స్ ట్యూబరు కొలోసిస్ అధికారిని డాక్టర్ శైలజ, రుయా ఆసుపత్రి టీబి సిబ్బంది లోకేష్ బాబు, మురళీధర్,మహేశ్వరి, జెవిదాబి,శిరీష,కళా ప్రియ,కార్యాలయ సిబ్బంది,బండి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## నోరులేని జీవాలను కాపాడుకోవాలి

**రేణిగుంట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** ఇటీవల కాలంలో కురుస్తున్న అకాల వర్షాలకు నోరులేని పశువులకు వివిధ రకాల రోగాలు సోకే ప్రమాదం ఉందని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉందని రాస్ ప్రతినిధులు అన్నారు. పశువుల ఆరోగ్య సంరక్షణ కోసం రేణిగుంట మండలం అగ్రహారం నందు రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. పిడుదులు రాలడానికి మందును పిచికారి చేసి కడుపులో పురుగులు పోవడానికి ముందు తాగించారు. వైద్య శిబిరం నిర్వహించిన వారిలో రేణిగుంట ఏరియా పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ సునీత, ఏరియా పశు వైద్యులు స్రవంతి, భూపతి, ట్రస్టీ సుబ్బరత్నమ్మ, రాస్ ఉద్యోగులు గిరి ప్రసాద్, అన్బలగన్, ఇందుమతి, జ్యోతి, స్వాతి, నాగమణి, శంకరయ్య, రైతులు పాల్గొన్నారు.

## రేణిగుంటలో ఘనంగా విశ్వకర్మ జయంతి



రేణిగుంట సెప్టెంబర్ 17 ప్రభాతవార్త రేణిగుంట పట్టణం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద బుధవారం కులవృత్తుల ఆరాధ్య దైవం విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి సాంప్రదాయ బద్ధంగా పూజలు చేశారు. ఎంపీడీవో రవి చంద్ర మాట్లాడుతూ కులవృత్తులు చేసుకునేవారు విశ్వకర్మను కుల గురువుగా ఆరాధిస్తారన్నారు. తరతరాలుగా విశ్వకర్మలు మానవులకు ఉపయోగపడే అనేక రకాల వస్తువులు తయారు చేస్తున్నారన్నారు. పలుగు,పార, సుత్తి, కొడవలి, హలం, బండి తదితర వస్తువులు విశ్వకర్మలు తయారు చేసినవి అన్నారు. కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు, బిజెపి యువనేత వెంకటాద్రి యాదవ్, రేణిగుంట పట్టణ టిడిపి యువనేత ఎంజిరెడ్డి, సాగర్, రాష్ట్ర బిఎంఎస్ కార్యదర్శి సీనప్ప, టిడిపి బీసీ నాయకులు ప్రభాకరాచారి, మండల బిజెపి నాయకులు బొబ్బిలిరెడ్డి, రేణిగుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వి.ఆర్.రావణన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా ప్రధాన కార్యదర్శిగా కొండ్రెడ్డి ఈశ్వరమ్మ





**. రేణిగుంట సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** రేణిగుంట మండల ఐద్వా ప్రధాన కార్యదర్శిగా కొండ్రెడ్డి ఈశ్వరమ్మ, అధ్యక్షురాలిగా భారతిని బుధవారం స్థానిక సుందరయ్య భవన్లో జిల్లా ఐద్వా ప్రధాన కార్యదర్శి లక్ష్మిసాయి సమక్షంలో, సిపిఎం పార్టీ ఎంపిటీసి రాజేశ్వరి అధ్యక్షతన జరిగిన ఐద్వా మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 17 మంది సభ్యులతో కూడిన మండల కమిటీని ఏకగ్రీవంగా నిర్మించుకున్నారు. మండల ఉపాధ్యక్షులుగా రాజేశ్వరి, లక్ష్మి, సహాయ కార్యదర్శులుగా సత్య శ్రీ, శిరీష, ధరణి, కమిటీ సభ్యులుగా సుప్రజ, శాంతి, నూర్జహాన్, అమ్ములు, కుమారి, పద్మావతి, లక్ష్మి, సులోచన, కో ఆప్షన్ సభ్యురాలిగా లక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మహిళలకు ఇతోధిక సేవలందించాలి



తొట్టంబేడు,సెప్టెంబర్ 17 ప్రభాతవార్త గ్రామాల్లోని మహిళలకు ఇతోధిక వైద్యసేవలందించాలని కాసరం పిహెచ్‌సి పరిధిలోని పెద్ద కనపర్తిలో జరిగిన సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ మాధవుడు సూచించారు.ప్రభుత్వం ప్రకటించిన స్వస్తనారీ స్వస్తశక్తి పరివార్ కార్యక్రమాలను అక్టోబర్ 2 వరకు నిర్వహించుటకు ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా మహిళలకు చైతన్యం చేయుటకు రూపొందించారు. ప్రధాని మోదీ 75వ జన్మదిన సందర్బంగా ఈ కార్యక్రమాలను నిర్వహించారు. కౌమరదశ బాలికలు,మహిళలకు ప్రత్యేక అవగాహనకార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో డాక్టర్ శివకుమార్,సూపర్‌వైజర్ గౌరి, బాషా,సంబంధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## తిరుపతి రూరల్ మండలం ఎస్ జి ఎఫ్ బ్యాడ్మింటన్ పోటీలు



**తిరుపతి క్రీడ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త** తిరుపతి రూరల్ మండలం ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీల్లో భాగంగా శ్రీనివాసా స్పోర్ట్స్ కాంప్లెక్స్ తిరుపతిలో ఎస్‌జిఎఫ్ అండర్ 14, 17 బాల బాలికల బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. సుమారు 100 మంది బాలబాలికలు ఎంపికకు హాజరైయ్యారు. వారిలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ఎంపిక కమిటీ మండల కోఆర్డినేటర్ సాంబశివరావు, సుబ్రహ్మణ్యం రెడ్డి, సురేష్ ఆధ్వర్యంలో అండర్ 14 బాల,బాలికలు ఐదుగురు అండర్ 17 బాల,బాలికలు ఐదుగురు చొప్పున ఎంపిక చేసారు. ఎంపిక పోటీలకు ముఖ్య అతిథులుగా డిఎస్‌డిఓ శశిధర్, స్కూల్ గేమ్స్ మహిళా కార్యదర్శి భార్గవి, బ్యాడ్మింటన్ కోచ్ నాగరాజు, జూడో కోచ్ గోపి, పిడి నందకుమార్ పాల్గొన్నారు. వీరు త్వరలో నిర్వహించబోయే డివిజనల్ స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు.

## బిసి హాస్టల్‌కు ఎమ్మెల్యే వాటర్ ఫిల్టర్ల వితరణ



**పుత్తూరు(నగరి), సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** నగరి మునిసిపాలిటీలోని కరకంతాపురం బిసి హాస్టల్‌కు ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ రెండు వాటర్ ఫిల్టర్‌లను ఉచితంగా అందించారు. స్థానిక నాయకులు ఈ ఫిల్టర్లను బుధవారం హాస్టల్‌కు వెళ్లి విద్యార్ధులకు అందించారు. హాస్టల్‌లో వుంటున్న 85 మంది విద్యార్ధులకు ఈ ఫిల్టర్ల వల్ల ప్రయోజనం చేకూరు తుంది. పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్‌నాయుడు, నాయకులు జ్యోతినాయుడు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**పుత్తూరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్న పలువురికి మెడికల్ బిల్ రీఎంబర్స్‌మెంట్ కింద సిఎం సహాయ నిధి నుంచి నియోజకవర్గంలోని 8 మందికి రూ. 5,11,495 లక్షలకు సంబంధించి బుధవారం ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ చెక్కులు పంపిణీ చేశారు. నగరి రూరల్ మండలం చిన్నతంగల్ గ్రామానికి చెందిన గోపాల్‌కు రూ. 45,000 వేలు, అగరం గ్రామంలోని గజేంద్రకు రూ. 1,20,000 లక్షలు, కె.జి.కుప్పం గ్రామానికి చెందిన పి.లోకేష్‌కు రూ. 54,150 వేలు, దేసూరు అగరానికి చెందిన జయకృష్ణకు రూ. 99,782 వేలు అందించారు. అలాగే నింద్ర మండలం కె.ఆర్.పాలెంలోని టి.హరీష్‌కు రూ. 75,102 వేలు, కావనూరుకు చెందిన బి.జయమ్మకు రూ. 25,000 వేలు, నగరి మునిసిపాలిటీలోని పుదుపేటకు చెందిన కె.రాజశేఖర్‌కు రూ. 67,461 వేలు, నారాయణవనం మండలం ఎగువ బొప్పరాజుపాలెంనకు చెందిన వచనకు రూ. 25,000 వేలు అందించారు.

## పుత్తూరులో ప్రధాని జన్మదిన వేడుకలు



**పుత్తూరు రూరల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ భారత దేశ ప్రధాన మంత్రి మోదీ 75వ జన్మదినం సందర్భంగా పుత్తూరు మండల కమిటీ అధ్యక్షులు గిరి ప్రసాద్, చెన్నకేశవ ఆధ్వర్యంలో మోదీ జన్మదిన ఉత్సవం ఘనంగా జరిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాబు, ఆపస్ రాష్ట్ర గౌరవఅధ్యక్షులుమేకలసుబ్రహ్మణ్యం, కన్వీనర్ బాబు, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సరసమ్మ, హరికృష్ణ, నాగరాజు, చెంగల్రాయల్, వరలక్ష్మి, రఘుపతి, కార్తీక్, అరుణాచలంరెడ్డి, రామమూర్తిరాజు, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**న నిషిధరాజు ఆధ్వర్యంలో...** పుత్తూరు మండలంలో భారతీయ జనతా పార్టీ ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.నిషిధరాజు ఆధ్వర్యంలో హిమజ డిగ్రీ కాలేజీలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 75 మంది విద్యార్థులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పుత్తూరు మాజీ మండల అధ్యక్షులు శ్రీధర్, ఓబీసీ మండల అధ్యక్షులు హరి, మహిళా మోర్చా అధ్యక్షురాలు భువనేశ్వరి, పుత్తూరు మండలం రూరల్ అధ్యక్షులు కేశవులు, బీజేవైఎం యువత అధ్యక్షుడు ప్రకాష్, సుధాకర్, నగరి మాజీ మండల అధ్యక్షులు పొన్నప్ప, చిత్తూరు జిల్లా వీవర్స్ సెల్ మెంబరు మనీవనాన్, మహిళా మోర్చా నాయకులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్‌జీఎఫ్ పోటీలో పుత్తూరు విద్యార్థులు ఎంపిక



**పుత్తూరు రూరల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** పుత్తూరు ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి ఎస్‌జీఎఫ్ ఎంపిక పోటీల్లో అండర్-14 బాల బాలికలు అండర్-17 బాల బాలికలకు ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, యోగా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన విద్యార్థులు డివిజనల్ స్థాయిలో జరుగు పోటీల్లో పాల్గొంటారని మండల కో-ఆర్డినేటర్ గోపికృష్ణ, పీడీ తెలిపారు. కార్యక్రమంలో పీడీలు జయప్రకాష్, మోహన్, గుర్రప్ప, వేలు, కేశవులు,మోహన్, షంషుద్దీన్, శివ, ఆర్ముగం, రాజశేఖర్, సుబ్రహ్మణ్యం, రేఖ, గోవిందమ్మ పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యంపై అవగాహన

**వడమాలపేట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** మహి ళలు ఆరోగ్య ంగా ఉంటే ఆ కుటుంబం శక్తివంతంగా ఉంటుందని వడమాలపేట మండల వైద్యాధికారి సందీప్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెం బరు 17 నుంచి రెండు వారాల పాటు స్వస్త్ వారి స్వశక్తి అభి యాన్(ఆరోగ్య వంతమైన మహిళ-శక్తి వంతమైన కుటుంబం) ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బల పరిచే లక్ష్యంతో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహార కాయకూరలు, పప్పు, దినుషులు ప్రదర్శించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి పురుషోత్తంరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీతాంజలి, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంపై అవగాహన

**వడమాలపేట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం ఎంతో అవసరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీతాంజలి పేర్కొన్నారు. పౌష్టికాహారం ఆవశ్యకతపై బుధవారం శ్రీ బొమ్మరాజుపురంలో ప్రదర్శన నిర్వహించారు. ప్రతి ఇంట్లో మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ మణిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా పోషక విలువలు ఉన్న పప్పు దినుషులు, కూరగాయలను ప్రదర్శించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## పుత్తూరులో మహిళల ఆరోగ్యంపై అవగాహన



**పుత్తూరు రూరల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం శక్తివం తంగా ఉంటుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.సంధ్య అవగాహన కల్పించారు. బుధవారం స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తొలి రోజు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పుత్తూరు మండలంలోని యూపీహెచ్‌సీ గోవిందపాళెంలో పీహెచ్‌సీ పీఆర్ మంగళం పరిధిలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా లబ్ధిదారులైన గర్బవతులు, బాలింతలు, తల్లులకు చిన్న పిల్లలకు ఆహారపు అలవాట్ల పద్ధతుల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 16 తేదీ వరకు స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో సూపర్‌వైజర్ శ్రీదేవి, అనిత, యూపీహెచ్‌సీ డాక్టర్ వై.రమేష్, మెడికల్‌ఆఫీసర్, వైద్య సిబ్బంది, పీఆర్ మండలం పీహెచ్‌సీ మెడికల్, ఆఫీసర్ హేమభూషణ్‌రెడ్డి, కె.సాయిచరణ్, పీహెచ్‌ఎన్ విజయకుమారి, హెల్త్ సూపర్‌వైజర్ ఉమాకుమారి, ఏఎన్ఎం, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల అభీష్టం మేరకు... నడివీధి గంగమ్మను అక్కడే ఉంచాలి

-పంచాయతీ కార్యదర్శికి విన్నవించుకున్న రాంధాస్ కాలనీ వాసులు



**తిరుపతిరూరల్,సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** రాంధాస్ కాలనీ వాసుల ఇష్టదేవమైన నడివీధి గంగమ్మను ప్రజల అభీష్టం మేరకు అక్కడే ఉంచాలని కాలనీ వాసులు కోరారు. ఈ మేరకు బుధవారం వేదాంతపురం గ్రామ పంచాయతీ కార్యధర్శి నషిరిన్ బేగంకు వినతిపత్రం అందజేసారు. పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తిరుపతిరూరల్ వేదాంతపురం గ్రామ పంచాయతీ పరిధిలోని రాంధాస్ కాలనీలో ఉన్న నడివీధి గంగమ్మను స్థానచలనం కలిగించాలని, పంచాయతీ కార్యధర్శి సిబ్బందితో అక్కడికి రాగా కాలనీవాసులు పెద్దఎత్తున గుమికూడారు. సంవత్సరాలు నడివీధిలో కొలువైన గంగమ్మను గ్రామ దేవతగా కాలనీవాసులు కొలుస్తున్నారని తెలిపారు. ఎవరికి ఇబ్బంది లేకుండి రోడ్డులో ఉన్న గంగమ్మను స్థానం చేయరాదని స్థానిక టిడిపి నాయకులు పరంధామయాదవ్, చంద్రముదిరాజ్, శ్యాంబాబు, కాలనీ వాలసులు పంచాయతీ కార్యధర్శికి వినతిపత్రం అందజేసారు. వీరికి విశ్వహిందూ పరిషత్ నాయకులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులతో పాటు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రఘువర్మ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి : ఎంపీపీ




బాలాయపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: సీజన్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకో వాలని వైద్య సిబ్బందికి ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి సూచించారు. బాలాయపల్లి స్త్రీ శక్తి కార్యాలయంలో మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ముందుగా అన్ని శాఖల అధికారులతో ఇప్పటివరకు జరిగిన, జరుగుతున్న పనులు పురోగతి ఎంపీపీ అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం రీత్య సీజనల్ వ్యాధులు శోకకుండా డయేరియా, వైరల జ్వరాలు సోకకుండా గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగు పరచాలని ఎంపీపీ అధికారులను ఆదేశించారు. కొంతమంది రైతులు ఫారెస్ట్ భూములను ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారని వారిపై క్రిమినల్ చర్యలు ఉంటాయని ఫారెస్ట్ అధికారిణి భవాని తెలిపారు. రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని ఏవో విజయలక్ష్మిని ఎంపిపి ఆదేశించారు. వెంగమాంబపురం పంచాయతీలో కొంతమంది అక్రమంగా మోటర్ బిగించుకుని పంచాయతీ నీటిని వాడుకుంటున్నారని మోటార్లను తొలగించి, నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవాలని ఎంపీపీ భాస్కర్ రెడ్డిని సర్పంచ్ బి.వెంకట సుబ్బయ్య కోరారు. డిజిటల్ అసిస్టెంట్ను నియమించాలని సర్పంచ్ కోరారు. జయంపు చెరువుకు తెలుగు గంగనీరు వచ్చేలా చూడాలని ఇరిగేషన్ తెలుగు అధికారులను ఎంపిపి ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ఏపీవో జ్యోతి మాట్లాడుతూ రైతులు నిమ్మ, మామిడి కాకుండా డ్రాగన్, ఒకడో, కివి ఇంకా పలు రకాల పండ్ల తోటలు ఆదర్శవంతంగా సాగు చేయాలని కోరారు. వెలుగు ఏపిఎం కిరణ్ మాట్లాడుతూ 728 గ్రూపులకు 10 కోట్ల రూపాయలు రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. ఎంపీడీవో డీజే వినిల్ కుమార్, ఎంఈఓ నాగేశ్వరరావు, ఏపిఎం కిరణ్, ఏపిఓ జ్యోతి, ఎంపీటీసీలు ఎం సుజాత, రామయ్య, చంద్రమోళి వీళ్ళ సురేంద్రరెడ్డి, వైస్ ఎంపీపీ బట్టేపాటి మురళీమోహన్ రెడ్డి, నూతన ఎంపీడీవో నారాయణ, సర్పంచులు పాల్గొన్నారు.

## స్వస్తినారి స్వశక్తి పరివార్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



బాలాయపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: మండల కేంద్రమైన బాలయపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్యక్రమాన్ని ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం ప్రగతి పథంలో ముందుకు వెళుతుందని అన్నారు. కిషోర బాలికలకు కూడా వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం నేటి నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు కొనసాగుతుందని ఎంపిపి తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబ ఆరోగ్యంగా ఉంటుందని వైద్యాధికారి వెంకటరెడ్డి అన్నారు. ఉట్లపల్లిలో జరిగిన స్వస్తినారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో వైద్యాధికారిణి లియోనా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డీజే వినీల్ కుమార్, వైద్యాధికారులు లియోనా, వెంకటరెడ్డి, సూపర్వైజర్లు ప్రసన్న, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



వెంకటగిరి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: పేదల సంక్షేమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరిలోని ఆయన నివాస గృహంలో 15 మందికి 12 లక్షల 30000 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదల కోసం సీఎం సహాయనిధి చెక్కులను ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పునుగోటి విశ్వనాథం, మండల పార్టీ అధ్యక్షులు చంద్రమోళిరెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన సంచార జాతుల

### అఖిల భారత జాతీయ మండలి కార్యదర్శి వెంకటేశ్వర్లు

వెంకటగిరి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : బిజెపి కార్యాలయం నందు దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఎస్ ఎస్ ఆర్‌నాయుడు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం ప్రపంచ దేశానికి గర్వకారణమని ఆయన తెలిపారు. దేశంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాలకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన నారాయణ

బాలాయపల్లె, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: బాలాయపల్లి ఎంపీడీవోగా దాసరి నారాయణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. మనుబోలు మండలంలో డిప్యూటీ ఎంపీడీవోగా సల్ నారాయణ పనిచేస్తూ ఇక్కడకు పదోన్నతిపై వచ్చారు. మండలంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## కొత్త ఈ పాస్ మిషన్‌లు అందజేత

వాకాడు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: మండల కేంద్రమైన వాకాడులోని బుధవారం ఎం ఎల్ ఎస్ స్టాక్ పాయింట్‌లో కొత్త ఈపాస్ మిషన్లో తాసిల్దార్‌లు సయ్యద్ ఇక్బాల్, జయజయరావు డీలర్లకు అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని మొత్తం ముప్పై రేషన్ షాపు డీలర్లు అందరికీ ఈ పాస్ మేషిన్‌లను అందించడం జరిగిందని తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో వాకాడు తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్, కోట తహశీల్దార్ జయ జయ రావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, గోడౌన్ డిటి వెంకటేశ్వర్లు, సిబ్బంది, డీలర్లు తదితరులు ఉన్నారు.

## ఎన్‌బికెఆర్‌లో ఇంటర్నల్ హ్యాకథాన్



కోట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: మండలంలోని విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో ప్రతిష్టాత్మకమైన స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్ 2025 విజయవంతమైందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయ కుమార్‌రెడ్డి అన్నారు. మూడురోజుల పాటు ఈ కార్యక్రమాలు కళాశాలలో ఎంతో ఉత్సాహభరితంగా కొనసాగాయి. బుధవారం జరిగిన ముగింపు సదస్సులో డైరెక్టర్ విజయ కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ హ్యాకథాన్‌లో విద్యార్థులు సృజనాత్మకత, విమర్శనాత్మకత, ఆలోచన మరియు ఆంత్రప్రెన్యూర్షిప్ భావనలు పెంపొందించడంలో ఎంత ముఖ్యమో వివరించారు. ఐఐసి అధ్యక్షులు డాక్టర్ పి.నందకుమార్ మాట్లాడుతూ ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్, డ్రోన్స్, బ్లాక్ చైన్, సెబర్ సెక్యూరిటీ, స్మార్ట్ మొబిలిటీ మరియు గ్రీన్ టెక్నాలజీ వంటి విభిన్న రంగాల్లో పరిష్కరించిన సమస్యలపై ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహబూబ్‌బాషా, ఎం.శంకరయ్య, పి.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## బలిజ పోరుకు కసరత్తు

కోట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: వచ్చే ఏడాది జనవరిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడంతో అధికారులు కసరత్తు చేస్తున్నారు. 2021 ఫిబ్రవరిలో నాలుగు విడతల్లో సంగ్రామం భేరీ సాగింది. ప్రస్తుత సర్పంచుల పదవీ కాలం వచ్చే ఏడాది ఏప్రిల్ మొదటి వారంతో ముగియనుంది. ఈ క్రమంలో వార్డుల పునర్విభజన, రిజర్వేషన్లు ఖరారు, నిర్వహణ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ప్రధానంగా కోట పంచాయతీని ఈసారి ఎలాగైనా కైవశం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు జలీల్ అహ్మద్ ప్రత్యేక దృష్టి సారించారు.

## ఇరిగేషన్ కార్యాలయం ప్రారంభం



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: పట్టణంలోని షార్ వైజంక్షన్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఇరిగేషన్ కార్యాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఇరిగేషన్ శాఖకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ ఎజి కిషోర్, తిరుమూరు సుధాకర్‌రెడ్డి, మాధవనాయుడు, పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు, ఇరిగేషన్ డీఈ కస్తూరి, ఏఇ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకులమా బొమ్మలమా...!

### -ప్రజా ప్రతినిధులకు ప్రోటోకాల్ లేదా -సర్వసభ్య సమావేశంలో రగడ



చౌడేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: ప్రజా ప్రతినిధులను కొంటున్నారా బొమ్మలను కొంటున్నారా... జడ్పీ పాఠశాలల్లో జరిగే కార్యక్రమాల్లో ఆహ్వానం లేదు ప్రభుత్వాధి కార్యకలాపాల్లో ప్రోటోకాల్ పాటించరా అంటూ జడ్పీటీసీ నడింపల్లి దామోదర్‌రాజు అధికారుల పనితీరుపై మండి పడ్డారు. స్థానిక మండల పరిపాలనా భవనంలో ఎంపిపి గాజుల రామ్మూర్తి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో ముందుచూపుతోనే యూరియాను సరఫరా చేశామనీ, ప్రస్తుతం రైతులు యూరియా కోసం ఎదురుచూసే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో 108వాహనం లేదనీ, రెండు నెలలు అవుతున్నారు ఇంత వరకు వాహనం ఎందుకు రాలేదన్నారు. గ్రామాల్లో పశువులకు వైద్యం ఉచితంగా కాకుండా నగదు తీసుకొంటున్నారని ఉపాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సర్పంచు జయసుదమ్మలు పశువైద్యాధికారి పవన్‌ను ప్రశ్నించారు. తహశీల్దార్ పార్వతి, ఇన్‌ఛార్జీ ఎంపిడిఓ అహమ్మద్‌భాషా, ఉపాధ్యక్షుడు నరసింహులుయాదవ్, సర్పంచుల సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, శాఖల అధికారులు, కార్యదర్శులు, ఎంపిటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## పిపిపి పద్ధతిలో పాత బస్టాండ్ అభివృద్ధి :ఎమ్మెల్యే



చిత్తూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: చిత్తూరు పాత బస్టాండ్ స్థలంను పిపిపి పద్దతిలో అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మేయర్ అముద, మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, కన్సల్టెంట్ ప్రతినిధులు, ఇతర అధికారులతో చిత్తూరు కాసు బ్రహ్మానందరెడ్డి బస్టాండ్(పాత బస్టాండ్) అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంటిగ్రేటెడ్ బస్టాండ్ అభివృద్ధి, నిర్మాణం, పిపిపి మోడల్ విధానంపై మున్సిపల్ అధికారులు, కన్సల్టెంట్ ప్రతినిధులతో సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ ఎ.ప్రసాద్, ఎపిసి నాగేంద్ర, ఎంఇ వెంకటరామిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని జన్మదిన వేడుకలో రక్తదాన శిబిరం



పెళ్లకూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: వికసిత్ భారత్ నిర్మాణ ప్రదాత విశ్వగురు ఆశాజ్యోతి భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలును తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎద్దుల నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెళ్ళకూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉచిత రక్తదాన శిబిరంలో పలువురు మండల బిజెపి కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎద్దుల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడీ మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడంతో పాటు దేశ ప్రజల గౌరవాన్ని పెంచి దేశ ప్రజలకు భద్రత భరోసా కల్పించాడు అన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటే మహాభాగ్యం : ఎమ్మెల్యే



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: ప్రతి ఇంట్లో మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరిసి మహాభాగ్యం పొందుతారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించిన నారీ శక్తి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మహిళలను ఆరోగ్యవంతులుగా చూడాలన్న లక్ష్యంతో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు వారి వయస్సు రీత్యా వివిధ దశల్లో సంక్రమించే వ్యాధుల పట్ల అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపడుతున్నారని తెలిపారు. సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రిలో రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో బెడ్లపై ఉన్న బెడ్‌షీట్లను చూసి ఆసుపత్రి సూపరింటిండెంట్ రమేష్‌పై కొంత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ ఎజి కిషోర్, తిరుమూరు సుధాకర్‌రెడ్డి, మాధవనాయుడు, రాష్ట్ర బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: ఆచార్య భరద్వాజ సేవాసంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గోపాల్‌రెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రీడా సామగ్రి, నోటు పుస్తకాలను బుధవారం అందజేశారు. ఎంఇఓ కెఎంఎస్ సునీల చేతులు మీదుగా ఈ సామగ్రిని అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు కాటమ్మ, ఉపాధ్యాయురాలు అనిత సలోమి, ఆచార్య భరద్వాజ సేవాసంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ మోడీ సంకల్పం దేశానికి స్ఫూర్తి



గూడూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: దేశ ప్రజల సంక్షేమం, వికసిత్ భారత్ కోసం ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పం దేశ ప్రజలకు స్ఫూర్తి అని గూడూరు అర్బన్ మండల బిజెపి అధ్యక్షులు కె.దయాకర్ పేర్కొన్నారు. మంగళవారం రెండో పట్టణ పట్టణ పరిధి నరసింగరావుపేటలో ఉన్న బిజెపి కార్యాలయంలో అర్బన్ మండల అధ్యక్షులు దయాకర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గూడూరు అర్బన్ మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి రవీంద్ర, కోశాధికారి నిరంజన్, ఉపాధ్యక్షులు గుమ్మడి శ్రీనివాసులు, బాలకృష్ణ నాయుడు, ఐ సురేష్ బాబు, నీలి ధనంజయ, భార్గవ్, ఓబీసీ మోర్చా నాయకులు కటకాల సురేష్, డివిఎంసి మాజీ సభ్యులు, బిజెపి నాయకులు దాసరి వెంకటేశ్వర్లు యువ మోర్చా నాయకులు శివకుమార్, నాయకులు రమేష్, రమేష్ బాబు, మహిళా మోర్చా నాయకులు బాలామణి, తూపిలి లక్ష్మి భవాని, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: ఎమ్మెల్యే



గూడూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు రావని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి అనేక కార్యక్రమాలు తీసుకువచ్చారని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని జడ్పీ హైస్కూల్లో జరిగిన స్వచ్ఛోత్సవ్ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నాయకులు పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచు రామయ్య, చంద్రమోళి, రహీం, ఇజ్రాయిల్ , అల్లి భాష, మోహన్, అమరయ్య నాయుడు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జెండా మహోత్సవాన్ని జరుపుకోవాలి : ఎమ్మెల్యే



గూడూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: గూడూరులో ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఆంజనేయ స్వామి జెండా మహోత్సవాన్ని ప్రశాంతమైన వాతావరణంలో ఎవ్వరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలియజేశారు. పట్టణంలోని రోటరీ భవనంలో జండా ఉత్సవ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. గూడూరు పట్టణంలోని రోటరీ భవనంలో శ్రీ ఆంజనేయ స్వామి జెండా మహోత్సవ ఉత్సవ కమిటీ సభ్యులతో డీఎస్పీ గీతా కుమారి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ శాసనసభ్యులు సునీల్ కుమార్ మాట్లాడుతూ దేశంలోనే పేరుగాంచిన మైసూరు తర్వాత రెండవ అతిపెద్ద జెండా మహోత్సవం గూడూరు పట్టణంలో మాత్రమే జరుగుతుందని, ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ ఆర్.వి ప్రసాద్, సిఐలు శేఖర్ బాబు, కిషోర్ బాబు, శ్రీనివాస్, ఎక్సైజ్ ఎస్సై మహేష్, ఎలక్ట్రికల్ ఏఈ ఏడుకొండలు, నాయకులు ఆరికట్ల మస్తాన్ నాయుడు అబ్దుల్ రహీం ఇజ్రాయిల్ కుమార్ బిల్లు చెంచురామయ్య ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగీకార్-2025 బ్రోచర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



పుత్తూరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : పుత్తూరు సబ్ డివిజన్ పరిధిలో పిఎంఎవై 2.0 పథకాన్ని ప్రారంభించి ఒక ఏడాది పూర్తయిన సందర్భంగా దీనికి సంబంధించి అంగీకార్ – 2025 బ్రోచర్‌ను బుధవారం ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎంఎవై పథకం ప్రచార అవగాహన కార్యక్రమంలో లబ్దిదారులకు పథకం ప్రయోజనాలు తెలియజేయడం, పిఎం సూర్యఘర్ ఉచిత విద్యుత్ యోజన ప్రయోజనాలు లబ్దిదారులకు చేరవేయడం వంటి అంశాలపై సెప్టెంబరు, అక్టోబరు రెండు నెలల పాటు ప్రజలకు అవగాహన కల్పించడం కోసం అంగీకార్ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. కొత్తగా నిర్మించిన ఇళ్ల గృహ ప్రవేశాలు కూడా నిర్వహణ కూడా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆవిష్కరణలో గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లు, టిడ్కో అధికారులు పాల్గొన్నారు.

## విమానాశ్రయంలో వైభవంగా యాత్రి సేవా దివస్




రేణిగుంట సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: యాత్రికుల సేవ చేయడమే ప్రధాన ఎజెండాగా ఎయిర్పోర్ట్ అథారిటీస్ ఆఫ్ ఇండియా పనిచేస్తుందని రేణిగుంట (తిరుపతి) అంతర్జాతీయ విమానాశ్రయ డైరెక్టర్ భూమి నాథన్ అన్నారు. రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం నందు బుధవారం జాతీయ స్థాయిలో చేపట్టిన యాత్రి సేవా దివస్ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వివిధ రకాల ప్రజోపకరమైన కార్యక్రమాలను ఏర్పోర్ట్ అథారిటీస్ ఆఫ్ ఇండియా అధికారులు సిబ్బంది చేపట్టారు. విమానాశ్రయ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎయిర్పోర్ట్ డైరెక్టర్ భూమినాథన్ మాట్లాడుతూ యాత్రి సేవా దివస్‌ను విజయవంతం చేసినందుకు ప్రయాణికులతో పాటు విమానాశ్రయంలో విధులు నిర్వహిస్తున్న వివిధ విమానయాల శాఖల అధికారులు, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ అథారిటీస్ ఆఫ్ ఇండియా మేనేజర్లు మణిదీప్, కార్తీక్, ప్రణయ్ రెడ్డి, సెల్వి, సీనియర్ హెచ్ఆర్ మేనేజర్ కశ్యప్, ఆపరేషన్ ఇన్చార్జి ప్రణయ్, సీఈఓ రాజేంద్ర, రాధాకృష్ణ , వివిధ విమానయాన సర్వీసుల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## ఉచిత కంటి వైద్య పరీక్షలు

గూడూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: పట్టణంలోని కుమ్మరి వీధి ప్రాంతంలో ఉన్న శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో 80 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు.శ్రీ సత్య సాయి సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతి నెల 3వ బుధవారం చెన్నైకి చెందిన అగర్వాల్ ఐ హాస్పిటల్ సిబ్బంది గూడూరుకి వచ్చి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. సత్య సాయి సేవా సమితి సభ్యులు సురేష్ బాబు, దాము ప్రతాప్, సుబ్బారావు, ఆనంద్, మల్లికార్జున్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ

### - ఏబీవీపీ గూడూరు నగర నూతన కమిటీ ఎన్నిక



గూడూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: స్థానిక ముత్యాలపేట నందు గల కేశవ నిలయం నందు ఏబివిపి నగర కార్యవర్గ సమావేశం జరిగింది. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గూడూరు నగర నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ జిల్లా కళాశాల విద్యార్థి ప్రముఖ మన్నూరు మల్లికార్జున మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అని అతి కొద్ది మంది విద్యార్థులతో ప్రారంభమై నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఏబీవీపీ ఆవిర్భవించింది అన్నారు. కేవలం విద్యార్థుల సమస్యలు మాత్రమే కాకుండా విద్యార్థులలో దేశభక్తిని పెంపొందిస్తుందన్నారు. నగర కార్యదర్శి శివ చరణ్, సంయుక్త కార్యదర్శులు హాసిని, యక్సిత, విగ్నేష్, శశిధర్ వైస్ ప్రెసిడెంట్స్ సామంత్, కీర్తన, అక్షర, కిరణ్ మహిళా కన్వీనర్ ముని లక్ష్మి, మహిళా కో కన్వీనర్ మీనాక్షి, మీడియా శివమని, షారుఖ్ సోషల్ మీడియా ప్రీతి, అబూ భాకర్, ఉద్యమాల కన్వీనర్ సుప్రీత్, తిరుపతి విభాగ్ సంఘటన కార్యదర్శి సత్య నారాయణ, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణలో వర్చువల్ ల్యాబ్ ప్రారంభం



గూడూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ సులభంగా అందించేందుకు వర్చువల్ ల్యాబ్‌ను ప్రారంభిస్తామని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది పేర్కొన్నారు. ఈ వర్చువల్ ల్యాబ్స్ ప్రోగ్రామ్ విజయవంతంగా నిర్వహించబడటానికి కళాశాల డైరెక్టర్ డా. బి. దత్తాత్రేయ శర్మ, డీన్ (ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్) డా. కె.విశ్వక్సేన రెడ్డి, ప్రిన్సిపాల్ డా. వి. రవి ప్రసాద్, విభాగాధిపతి డా. వై. నీరజ, ఇతర అధ్యాపకులు ప్రత్యేకంగా సమన్వయం చేసి, విద్యార్థులకు అనేక ఉపయోగకరమైన విషయాలను పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్, నిర్వాహకులు, ఏవో కొండారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులును అభినందించారు.

## స్వస్తి నారీ స్వశక్తి అభియాన్‌లో ఎమ్మెల్యే



గూడూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా స్వస్తి నారీ స్వశక్తి అభియాన్ కార్యక్రమం ఏర్పాటు చేసి మహిళ లందరూ ఆరోగ్యంగా ఉండేందుకు రక్త పరీక్షలు నిర్వహించడం వారికి మందులు అందజేయడం జరుగుతుందని గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో టిడిపి ప్రభుత్వంలోనే అనేక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో స్వస్తి నారీ స్వశక్తి అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పలువురు మహిళలు రక్త పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరెంటెంట్ షరీనా, డాక్టర్ లక్ష్మి నారాయణ, సిఐ శేఖర్ బాబు, నాయకులు బిల్లు చెంచురామయ్య, రహీం, మస్తాన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు తనిఖీ



వాకాడు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: మండల పరిధిలో ముట్టెంబాక గ్రామంలో బుధవారం జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏపీవో విజయతో కలిసి ముట్టెంబాక గ్రామంలో జరుగుతున్న పనులు నిర్వహణ, కొలతలును క్షుణ్ణంగా పరిశీలించారు. కూలీలతో పిడి శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ అధికారులు చెప్పిన విధంగా పనులు చేసుకోవాలని సూచించారు, ఇబ్బందులు పెడితే తన దృష్టికి తీసుకురావాల న్నారు, పనిచేసిన వేతనాలు ప్రతి ఒక్కరికి అకౌంట్లో పడతాయని ఆందోళన వద్దని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీవో విజయ, ఈసీ మల్లికార్జున, సిబ్బంది ఉన్నారు.

## వాకాడులో మోడీ పుట్టినరోజు వేడుకలు

వాకాడు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: మండలంలోని జాంద్రపేట గ్రామంలో బుధవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. జాంద్రపేట గ్రామంలోని వున్న ప్రాథమిక పాఠశాలలో బిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కాలవల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా కేకును కట్ చేసి విద్యార్థిని, విద్యార్థులకు పంచిపెట్టారు. పాఠశాల ఉపాధ్యాయులు, బిజెపి నాయకులు సంగీతం భాస్కర్, శ్రీనివాసులు, అంగనవాడి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకలు



వాకాడు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహించి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండుగగా వేడుకలు నిర్వహించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఉన్నారు అని తెలియజేశారు. హిందూ సంప్రదాయం ప్రకారం, విశ్వకర్మను ప్రపంచంలోని డివైన్ ఇంజనీర్ అని పిలుస్తారు. సాధారణంగా ప్రతి సంవత్సరం గ్రెగోరియన్ క్యాలెండర్ తేదీలో సెప్టెంబరు 16 నుండి 18 మధ్యన ఈ జయంతిని జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిందాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2.0 కార్యక్రమం



చిల్లకూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: మండలంలోని భారత ప్రధాని మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని, జిందాల్ ఫౌండేషన్, సింహపురం ఆధ్వర్యంలో 2.0 వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లింగవరం, తమ్మినపట్నం పంచాయతీల పరిసర గ్రామాలలో మొత్తం 2,000పండ్ల చెట్లు నాటాలని సంకల్పించారు. ప్రణాళికలో భాగంగా మొత్తం 2,000 మొక్కలలో, 300 మొక్కలను ఈ రోజు నాటగా, మిగిలిన వాటిని సెప్టెంబర్ 25లోపు గ్రామాల్లో పంపిణీ చేసి నాటే విధంగా ఈ ప్రచారాన్ని కొనసాగించనున్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు : సీఐ

గూడూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: గూడూరు పట్టణంలో జరగనున్న జండా ఉత్సవ వేడుకల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, అసాంఘిక చర్యలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని గూడూరు రెండో పట్టణ సిఐ శ్రీనివాసులు హెచ్చరించారు. మంగళవారం డి.ఎస్.పి గీతా కుమారి ఆదేశాల మేరకు గూడూరు రెండో పట్టణ పరిధిలో యాక్టివ్‌గా 15 మంది రౌడీ షీటర్లను గుర్తించి గూడూరు మండల మెజిస్ట్రేట్, రెండో పట్టణ సిఐ ఆధ్వర్యంలో బైండోవర్ చేశారు.

## స్వస్తి నారీ స్వశక్తి అభియాన్ పై అవగాహన



చిల్లకూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: స్వస్తి నారీ స్వశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా చింతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల వల్లిపేడు, వరగలి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్లు వి. ఎడుకొండలు బి.సుమ పాలజాన్సన్, దినేష్య నాయకులు కొమరి సాయి బాబు, మేకల కిషోర్, పసల వెంకటేశ్వర్లు, ఉదయశేఖర్ రెడ్డి ఉల్సా వెంకటశ్వర్లు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## గణనాథుని లడ్డు ధర రూ 6.25 లక్షలు



కాణిపాకం, సెప్టెంబర్ ప్రభాతవార్త: కాణిపాకం దేవస్థానంలో బ్రహ్మోత్సవ మహాప్రసాదం లడ్డు 6.25 లక్షల రూపాయలు ధర పలికింది. ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి మహా ప్రసాదం లడ్డును ఉత్సవాల చివరి రోజు బహిరంగ వేలం వేస్తుంటారు. ఈసందర్భంగా హైదరాబాద్‌కు చెందిన వికలాంగుల కళ్యాణవేదిక సుభాష్ గుప్తా అనే భక్తుడు 6.25 లక్షల రూపాయలకు అత్యధిక పాటదా రుడుగా లడ్డును దక్కి ంచుకున్నారు. ఈవేలం పాటల్లో పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, దేవస్థానం ఈఓ కె.పెంచల కిషోర్, ఏఈఓలు రవీంద్రబాబు, ప్రసాద్, సూపరెంటెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, స్థానిక నాయకులతో పాటు భక్తులు పాల్గొన్నారు.